

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





బుధవారం 29 జనవరి 2025 పేజీలు 11


# నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఫోకస్



## మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) గ్రేటర్ లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఫోకస్ పెట్టినట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వెల్లడించారు. మంగళవారం ఉప్పల్ సర్కిల్ చిలుకా నగర్ వార్డు లో సుమారు రెండు కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మోడల్ గ్రేవ్ యార్డ్ ను డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ లతో కలిసి మేయర్ శంకుస్థాపన చేశారు. అనంతరం చిలుకా నగర్ లోని పలు కాలనీల సమస్యల పై కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వివరించగా వాటిని డిప్యూటీ మేయర్, అధికారులతో కలిసి సమస్యలను పరిశీలన చేసిన మేయర్ అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ పిస్తా హౌస్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి తో పాటు అక్కడ ఉన్న ఖాళీ స్థలంలో పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మిగతా 2లో



# ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రంగారెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ 11 వ రాష్ట్ర మహాసభలు హయత్ నగర్ బొమ్మిడి నాగిరెడ్డి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. మిగతా 2లో



# సంస్కృతి, సంప్రదాయాలు భవిష్యత్ తరాలకు అందించాలి

## ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని, మన చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను నాటక ప్రదర్శన ద్వారా నేటి తరానికి తెలిసేలా విద్యార్థులను శ్రీనిధి గ్లోబల్ స్కూల్ యాజమాన్యం ప్రోత్సహించడం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. మిగతా 2లో

# దోమలతో ప్రజలు అనారోగ్యం బారినపడకుండా సత్వర చర్యలు తీసుకోవాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :అధికారుల సమస్యలపై నిర్లక్ష్యం%ొ%ప్రజలకు ప్రాణ సంకటగా మారిందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ స్మశానవాటికలను స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ముందుగా బాలానగర్ డివిజన్ చరబండ రాజు కాలనీలోని స్మశానవాటికలను పరిశీలించి అక్కడ మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు.. ముఖ్యంగా నీటి సదుపాయం లేదని అలాగే పిచ్చి మొక్కలు అస్త వ్యస్తంగా పెరిగి చాలా ఇబ్బందిగా ఉంటుందని .. ప్రధానంగా దోమల సమస్య ఎక్కువగా ఉందని స్థాని కులు తెలపగా.. వెంటనే అక్కడ ఉన్న ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా కాంపౌండ్ వాల్ నిర్మించి పరిసరాలను శుభ్రం చేయాలని అలాగే నీటి సదుపాయం కల్పించాలని మూత్రశాలను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం వినాయక నగర్ లోని స్మశాన వాటికను పరిశీలించి అక్కడ కూడా మౌలిక సదుపాయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు.. ఎందుకు సరైన నిర్వహణ ఏర్పాట్లు చేయడం లేదని వెంటనే నీటి సదుపాయాలు మౌలిక వసతులు కల్పించి సానిటేషన్ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ప్రధానంగా బాలానగర్ లోని నాలా పరిసర ప్రాంతాలు కాలనీలు బస్తీలలో దోమల బెడద ఎక్కువైందని అధిక్కారులు పట్టించుకోవడంలేదని స్థానికుల పిర్యాదుతో స్పందించిన ఎమ్మెలే శానిటేషన్ విభాగం అధి కారులను, ఎంటమాలజీ విభాగం అధి కారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, ఫాగింగ్ క్రమం తప్పకుండా చేయాలని ఆదేశించారు. దోమలతో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా సత్వర చర్యలు తీసు కోవాలని సూచిం చారు. ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమస్యలు లేకుండా చూసుకోవాలని కోరారు.

# నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఫోకస్





**మొదటిపేజీ తరువాయి...** బ్యాంకు కాలనీలో ఓపెన్ డ్రైనేజీ స్థానంలో బాక్స్ డ్రైనేజీ పనులకు అంచనా ప్రాతిపదికకు అనుగుణంగా నిధులు మంజూరు కాలేదని, ఇంతకు ముందు ప్రతిపాదించిన అంచనా మేరకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కోరగా, అవసరమైన నిధుల మంజూరుకు నివేదిక పంపాలని జోనల్ ఎస్.ఈ ని మేయర్ ఆదేశించారు.

చిలుకా నగర్ మెయిన్ రోడ్డు పోచమ్మ టెంపుల్ చౌరస్తా వద్ద బోడుప్పల్ మున్సిపాలిటీ నుండి స్ట్రామ్ వాటర్ డ్రైన్, ఇండస్ట్రియల్ స్ట్రామ్ వాటర్ ఓవర్ ఫ్లో నీరు కాలనీలోకి రావడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ వివరించి, ప్రధాన ట్యాంక్ లైన్ నిర్మాణం చేపట్టాలని కోరగా, మేయర్ పరిశీలన చేసి వాటర్ వర్క్స్ ఎండి తో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు. నాచారం చెరువు మత్తడి నుండి ఓవర్ ఫ్లో తో కాలనీలోకి చెరువు నీరు రావడంతో ఇబ్బందులు పడుతున్నట్లు మల్లికార్జున్ నగర్ కాలనీవాసులు మేయర్ కు విన్నవించగా వరద నివారణకు చర్యలు తీసుకోవాలని జోనల్ ఎస్ ఈ ని ఆదేశించారు. అజాం పూర్ అలకపూరి నార్త్ కాలని వద్ద పార్కు అభివృద్ధి కి చర్యలు తీసుకుంటామని ఓపెన్ జిమ్ ఏర్పాటు తో పాటుగా వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులను ఆదేశించారు. మిస్టాట్ ఎన్ క్లేవ్ నాలా క్రాసింగ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గతంలో ఉన్న క్రాసింగ్ బ్రిడ్జి వరద నీరు నిలిచి దెబ్బతిన్న నేపథ్యంలో ఎత్తయిన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరారు. ఇందిరా నగర్ ప్రస్తుతం ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం తొలగించి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని మేయర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

మేయర్ వెంట డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, జోనల్ ఎస్ ఈ నిత్యానంద, ఉప్పల్ సర్కిల్ డి సి ఆంజనేయులు, జోనల్ జాయింట్ కమిషనర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## నిలోఫర్ ఆసుపత్రిలో కొత్తగా అందుబాటులోకి వచ్చిన కొత్త డిజిటల్ ఎక్స్ రే మిషన్ 500 ఏం.ఏ

▶▶ ఈ మిషన్ రాకతో ఆసుపత్రిలో అన్ని సమస్యలకు పూర్తి పరిష్కారం ▶▶ ఇకనుంచి నిలోఫర్ ఆసుపత్రిలో సెల్‌ఫోన్‌తో తీసినట్లే ఎక్స్‌రే తీసే సౌకర్యం లభ్యం ▶▶ నిలోఫర్ ఆసుపత్రిలో ఈ కొత్త ఎక్స్‌రే మిషన్ రావడం ఆసుపత్రికే ఎంతో గర్వకారణం–డా. రవికుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్:

అది రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ చిన్నారుల "నిలోఫర్ " ఆసుపత్రి. ఇక్కడి ఆసుపత్రికి నిత్యం రాష్ట్రంనుంచేగాక ఇతర రాష్ట్రాలనుంచికూడ చిన్నారుల తల్లిదండ్రులు అఘమేఘాలమీద తమ చిన్నారుల ఆరోగ్యం క్షీణిస్తున్న సమయంలో అఘమేఘాలమధ్య ఆసుపత్రికి తీసుకువస్తుంటారు. అందుకు ఇక్కడి వైద్య నిపుణులుకూడ చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించి,ప్రాణాపాయస్థితినుంచి పసి పాపలనుంచి,మైనర్ పిల్లలవరకు ఉచితంగా ఇక్కడి డాక్టర్లు మెరుగైన వైద్య సేవలు అందిస్తుంటారు. గత చాలా దశాబ్దాలుగా పసి పిల్లలకుగాని, మైనర్ పిల్లలకుగాని ఆరోగ్యం సరిగ్గా లేకపోతే,చిన్నారుల తల్లిదండ్రులు వెంటనే ఇక్కడి ఆసుపత్రికి వచ్చి,ఉచితంగా వైద్య సేవలు పొందుతుంటారు. అయితే ఇక్కడి ఆసుపత్రిలో చాలా ఏళ్లుగా ఎక్స్ రే విభాగంనుంచి చిన్నారుల తల్లిదండ్రులు ఎన్నో ఇబ్బందులకు గురిఅయ్యేవారు. గతంలో చిన్నారులకు ఏక్స్ రే తీయవల్సివస్తే, వారు ఎంతో ఇబ్బందులకు గురిఅయ్యేవారు. తీసిన ఏక్స్‌రేలను పెద్దగా చేయడానికి రాకపోవడం.... ఎక్స్‌రే ఫిల్మ్‌లను,కెమిక ల్స్‌లను కొనడం....డార్క్ రూమ్‌లో డెవలప్ చేయడంలో ఇబ్బందులు.... మ్యాన్ పవర్ సమస్య నెలకొనడం సమస్యలు చిన్నారుల తల్లిదండ్రులను పట్టిపీడించేవి. అయితే.... గత కొన్ని నెలల క్రితం ఇదే ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డా. రవికుమార్‌నే రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌ఛార్జీ సూపరింటెండెంట్‌గా నియమించిన తర్వాత, ఇన్‌ఛార్జీ సూపరింటెండెంట్‌గా ఆయన తనకు అప్పగించిన విధులను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించడంతో, రాష్ట్ర ప్రభుత్వం ,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాసైతం ఆయనే నిలోఫర్ ఆసుపత్రికి సూపరింటెండెంట్‌గా పూర్తి అర్హుడేనని గుర్తించి, డా. రవికూమార్‌నే,పూర్తిస్థాయి నిలోపర్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమించిన విషయం అందరికి తెలిసిందే. ఆసుపత్రి పూర్తిస్థాయి సూపరింటెండెంట్‌గా డా. రవికుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి ఆసుపత్రిలో పలు కీలక నిర్ణయాలు తీసుకోవడమేగాక, పలు నూతన సంస్కరణలకు శ్రీకారంచుట్టారు. గత కొన్ని రోజుల క్రితమే ఆసుపత్రిలో రూ.21లక్షల వ్యయంతో,అలెంజర్స్ కంపెనీ-2024కి సంబంధించిన నూతనంగా కొత్త డిజిటల్ ఏక్స్‌రే మిషన్ 500 ఏం.ఏను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కొత్త డిజిటల్ ఎక్స్ రే మిషన్‌వల్ల ఏక్స్ రే విభాగంలో నెలకున్న ఎన్నో సమస్యలకు ఫుల్‌స్టాప్ పడింది.అంతేగాక, సమయం పొందుపు కావడమేగాక, సత్వరమే కేవలం సెల్‌ఫోన్‌తో ఫోటో తీసేటంత సులభంగా ఎక్స్‌రేని తీసేందుకు ఈ కొత్త డిజిటల్ మిషన్ ఎంతో ఉపయోగపడుతుందని ఆసుపత్రి సూపరింటెంఎడెంట్ డా. రవికుమార్ "మేజర్‌న్యూస్"కు తెలిపారు. తీసిన ఏక్స్‌రేని పెద్దగా,చిన్నగా చేసుకోవడమేగాక, ఫోన్‌లో ఇతరులకు పంపించడమేగాక, వేరే కంప్యూటర్లకు కూడా ఇంటర్నేట్‌ద్వారా పంపించవచ్చని సూపరింటెండెంట్ డా. రవికుమార్ పేర్కొన్నారు.అలెంజర్స్ కంపెనీకి చెందిన 2024 సంవత్సరం మోడల్‌కు చెందిన కొత్త డిజిటల్ ఏక్స్ రే మిషన్ నిలోఫర్ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎంతో ఉపయోగకరంగా అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం ఇది ఫిక్స్డ్ ఏక్స్‌రే మిషన్ కాకుండవల్ల,అదనంగా ఆసుపత్రికి మరో బెడ్‌సైడ్‌కి వేరే ఏక్స్ రే మిషన్ కావల్సి ఉందని,ఆసుపత్రి వైద్యులద్వారా తెలిసింది. నిలోఫర్ ఆసుపత్రిలో మరింత మెరుగైన సౌకర్యాల కల్పనకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రవికుమార్ పూర్తి దృష్టిని కేంద్రీకరించి,నూతన సౌకర్యాల సంస్కరణలకు శ్రీకారంచుడుతున్నారు. ఇక్కడి ఆసుపత్రిలో నెలకున్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి,వాటిని దశలవారిగా పరిష్కారం అయ్యేవిధంగా తనవంతు కృషిచేస్తున్నారు.

### రాష్ట్ర ప్రభుత్వానికి–రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన డా. రవికుమార్




నిలోఫర్ ఆసుపత్రిలో కొత్తగా రూ.21లక్షల వ్యయంతో కూడిన కొత్త డిజిటల్ ఏక్స్ రే మిషన్‌ను కేటాయించడంలో ఎంతో సహకారం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహగార్కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటె ండెంట్ డా. రవికుమార్ తెలిపారు. ఏక్స్ రే మిషన్‌వల్ల రోగులకు కలుగుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యుల దృష్టికి తీసుకురాగా,అందుకు వెంటనే స్పందించి, ఆసుపత్రికి నూతన డిజిటల్ ఏక్స్‌రే మిషన్‌ను మంజూరుచేసి,పంపించడం ఎంతో అభినందనీయమన్నారు. దీనివల్ల ఏక్స్‌రే విభాగంలో నెలకున్న అన్ని సమస్యలకు పూర్తిగా పరిష్కారం లభించినట్లు అయిందని డా. రవికుమార్ తెలిపారు.

# సంస్కృతి, సంప్రదాయాలు భవిష్యత్ తరాలకు అందించాలి



**మొదటిపేజీ తరువాయి...** మంగళవారం ఐడిపిఎల్ లోని ఎంపిఆర్ కన్వెన్షన్ హాల్ నందు శ్రీనిధి గ్లోబల్ స్కూల్ అన్యువల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో 30 నిమిషాల నిడివితో ప్రదర్శించిన సంపూర్ణ రామాయణం నాటక ప్రదర్శన ఆహుతులను ఎంతగానో ఆకర్షించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మన చరిత్ర, సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరానికి తెలిసేలా సంపూర్ణ రామాయణం నాటక ప్రదర్శనలో విద్యార్థులను ప్రోత్సహించిన పాఠశాల యాజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ ఎంతో అవసరమని అన్నారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని ఘనంగా శాలువాతో సత్కరించి, మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, నాయకులు ఎర్ర సాయి కిరణ్, శ్రీనిధి గ్లోబల్ స్కూల్ చైర్మన్ డాక్టర్. నల్లపాటి వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ నల్లపాటి రాజేశ్వరి, డైరెక్టర్ నల్లపాటి సాయినాథ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, పీసీసీ మాజీ కార్యదర్శి, ఎల్ బీ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి మహాసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం లేదని, మీ ప్రధాన సమస్యలైన ఆసరా పెన్షన్, తెల్ల రేషన్ కార్డు, సూపర్ లగ్జరీ బస్సులో భార్య భర్తలకు ఉచిత ప్రయాణం, రిటైర్డ్ ఉద్యోగి చనిపోతే అంత్యక్రియలకు అందించే రూ.30 వేలు తక్షణమే అందే విధంగా చూస్తామని, హైదరాబాద్ పరిసర ప్రాంతంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కు 1000 గజాల స్థలం బిల్డింగ్ నిర్మించడానికి నిధులు మంజూరు అయ్యే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎంఏ రెహమాన్ సోఫీ, ప్రధాన కార్యదర్శి బి వి కోటయ్య, కోశాధికారి యస్. బుచ్చి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనందం, రాజయ్య, పి ఎల్ ఎన్ రావు, అయ్యన్న గౌడ్, పాండురంగరావు, యాదగిరి, స్వామి, మల్లేశ్వర రావు, గోపాల్ చారి, గోపాల్ రెడ్డి, సత్యన్న చారి, యూసఫ్, చెన్నారెడ్డి, ఖదీర్, వీరాస్వామి, వెంకటేశం, అస్లాం తదితరులు పాల్గొన్నారు.



## ఏఐఎస్ఎఫ్ డైరీ ఆవిష్కరించిన విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏ ఐ ఎస్ ఎఫ్ పోరాడాలని విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముద్రించిన2025 డైరీనీ హైదరాబాద్ బషీర్ బాగ్ లోని విద్య కమిషన్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యారంగంలో పలు సమస్యలపై మురళి, నాయకులతో చర్చించారు. విద్యారంగం బలోపేతం కోసం సూచనలు ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యా కమీషన్ సభ్యులు ప్రొ. పిఎల్ . విశ్వేశ్వర్ రావు, చారకొండ వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్,రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బానోత్ రఘురాం,గ్యార క్రాంతి, గ్యార నరేష్,రెహమాన్, కాసోజు నాగజ్యోతి,రాజు,లెనిన్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న పార్టీ కార్యకర్తలు నాయకుల పై చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ పార్టీకి ఇంచార్జి బండి రమేష్ కు వినతిపత్ర%శీ% అందించిన కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు



బాలానగర్, మేజర్ న్యూస్ :జర్నలిస్టుల పేరుతో భవన నిర్మాణదారుల నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్న పార్టీ కార్యకర్తలు నాయకుల పై చర్యలు తీసుకోవాలి అని కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ%శీ% కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కు బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులను అడ్డం పెట్టుకొని వారి పేరు మీద భవన నిర్మాణదారులను భయభ్రాంతులకు గురిచేస్తూ పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తున్నారని ఇలాంటి వారిని నియంత్రించాలని వినతి పత్రంలో జర్నలిస్టులు పేర్కొన్నారు. ఇలాంటి చర్య కారణంగా అటు కాంగ్రెస్ పార్టీకి ఇటు జర్నలిస్టులకు చెడ్డ పేరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు నాగిరెడ్డి, పుష్పారెడ్డి , ప్రెస్ క్లబ్ ప్రతినిధులు గడ్డమీద బాలరాజు, దయాసాగర్ ,కరీం, మాణిక్ రెడ్డి , భాస్కర్, గంగరాజు, నజీర్, శ్రీనివాస్ యాదవ్, తిరుపతి, నరసింహారావు, వెంకట్రావు చంద్ర , వెంకట్, సోమిరెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి డివిజన్లోని దయార్ గూడ స్మశాన వాటికను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తో కలిసి పరిశీలించారు. అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి మోడల్ స్మశాన వాటికగా తీర్చిదిద్దాలని సూచించారు.. అలాగే ప్రకాష్ నగర్ స్మశాన వాటికలో బాత్రూం సదుపాయం కల్పించి రోడ్లు.. కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని సూచించారు.. ముఖ్యంగా దోమల సమస్య అధికంగా ఉన్న ఎడల అధికారులు ఎక్కడకక్కడ దోమల మందు పిచికారీ చేయాలని శానిటేషన్ విషయంలో అలసత్వం వహించద్దని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్ , డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ సునీల్, ప్రసన్న తదితరుల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్ల కార్యవర్గ సమావేశం ఈరోజు నగర గ్రంథాలయ సంస్థ హైదరాబాదు నందు కొక్కుల దేవేందర్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నగర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కే. ఉపేందర్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల జేఏసీ అధ్యక్షులు కే లక్ష్మయ్య హాజరైనారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల పెన్షన్ల ముఖ్యమైన సమస్య 010 మరియు హెల్త్ కార్డు దీని గురించి ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక భారం లేనందున ఈ విషయము గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీ భట్టి విక్రమ పరిశీలనకుతీసుకెళ్లి మాట్లాడతామని ఉపేందర్ రెడ్డి గట్టిగా హామీ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర పెన్షనర్ల %జీూజ% కమిటీ అధ్యక్షులు లక్ష్మయ్య మాట్లాడుతూ పెన్షనర్ల ఎన్నో విషయాలు ప్రభుత్వ దృష్టి తీసుకెళ్లి ఎన్నో పరిష్కారము చేసామని అలాగే ఎటువంటి ఆర్థిక భారం లేనందున న్యాయబద్ధంగా ఉన్నందున జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల పెన్షనర్లకు 010 పద్దు ద్వారా ట్రెజరీ జీతాలు పెన్షన్లు ఇప్పించటానికి కృషి చేస్తామని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సిద్దుల జ్ఞానేశ్వర్ బీపెన్షనర్ల జేఏసీ ప్రధాన కార్యదర్శి జీ.సత్య నారాయణ బీసోమశివయ్య జనరల్ సెక్రటరీ బీదాచేపల్లి బుచ్చయ్య కోశాధికారి బీతుమ్మ సత్య నారాయణ బీ కే.వీరప్ప బీబీ ఆముక్త మాల్యదా బీ 10 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## భారతమాత ఫౌండేషన్‌పై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారతమాత మహా హారతి సందర్భంగా ఆదివారం రాత్రి హుస్సేన్ సాగర్ లో జరిగిన బోటు ప్రమాద ఘటనకు కారకులైన వారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ, మాజీ పీసీసీ అధ్యక్షుడు హనుమంతరావు డిమాండ్ చేశారు. గల్లంతైన ఇంజనీరింగ్ విద్యార్థి అజయ్ కుటుంబానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రూ. 2 కోట్ల పరిహారం చెల్లించాలని ఆయన కోరారు ఈ మేరకు మంగళవారం బషీర్బాగులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. పేదలైన విద్యార్థి అజయ్ కుటుంబ సభ్యులలో ఒకరికి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని చెప్పారు. బోటులో బాణసంచా పేలినప్పుడు హుస్సేన్ సాగర్ లో దూకిన సాయిచంద్, గణపతులకు కూడా గాయాలైనట్లు తెలిపారు. వారికి కూడా నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పుష్ప సినిమా హీరో అల్లు అర్జున్ పై తీసుకున్న చర్యల మాదిరే ఉండాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో లేబర్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ నాగభూషణం, టి పి సి సి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తలుపునూరి కృష్ణ గౌడ్, నాయకులు శ్రీకాంత్, దాత్రిక చందులాల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## డ్యూలింగో ఇంగ్లీష్ టెస్ట్ 'డిటెర్మినేడ్ స్కాలర్‌షిప్' ప్రారంభం




బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : ఎస్‌టీఈఎం మాస్టర్ డిగ్రీ కోసం 30,000 డాలర్ల స్కాలర్‌షిప్‌ను డ్యూలింగో, ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ భాగస్వామ్యంతో ప్రకటించింది. భారతీయ మహిళల కోసం అందుబాటులో ఉన్న ఈ స్కాలర్‌షిప్, 2026-27 అకడమిక్ సంవత్సరానికి అమెరికా విశ్వవిద్యాలయాల్లో ఎస్‌టీఈఎం కోర్సులకు దరఖాస్తు చేయడానికి ఆర్థిక మద్దతు అందిస్తుంది.దరఖాస్తులు 2025 జూన్‌లో మంథన్ పోర్టల్ ద్వారా ప్రారంభమవుతాయి, మరియు విజేతలను 2025 సెప్టెంబర్‌లో ప్రకటిస్తారు. %ుజువీ% రంగాలలో భారతీయ మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడమే ఈ స్కాలర్‌షిప్ ముఖ్య ఉద్దేశం.

## శానిటేషన్ సమస్యల నివారణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : దోమల నివారణకు, ఇంటింటి చెత్త సేకరణ తదితర శానిటేషన్ సమస్యల పరిష్కారానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ సూచించారు. మంగళవారం మల్కాజిగిరి శివపురిలోని తన కార్యాలయంలో జీహెచ్ఎంసి శానిటేషన్, ఎంతోమాలజీ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..మల్కాజిగిరి లో దోమల బెడద తీవ్రంగా ఉందన్నారు.దీని కోసం ఫిబ్రవరి మొదటి వారంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు.అధునాతన పరికరాలతో, నూతన విధానాలతో దోమల నియంత్రణ, నాలాల శుద్ధీకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘాల ప్రతినిధు లు, మేధావులు, యువతను భాగస్వామ్యం చేసుకుని విజయ వంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ హెచ్ మంజుల, ఎస్ఎస్ శ్రీనివాస్, ఎంతోమలజీ ఏఈ వనజ, శివ, గిరి, బాలమణి, రాంకీ ప్రతినిధి దయా నంద్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో కంటెంట్ రైటింగ్ వర్క్ షాప్ ప్రారంభం

### - నాలుగు రోజుల పాటు కొనసాగనున్న కార్యశాల.. - నైపుణ్యాలను పెంపొందించనున్న పరిశ్రమ నిపుణులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కంటెంట్ సృష్టి, కమ్యూనికేషన్ యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న వాతావరణానికి అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా నాలుగు రోజుల 'కంటెంట్ రైటింగ్ వర్క్ షాప్'ను గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) మంగళవారం ప్రారంభించారు. మీడియా స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం, విద్యార్థుల వ్యక్తిగత, వృత్తిపరమైన అభివృద్ధిలో జీవితకాల పెట్టుబడిగా రూపొందించారు. ఈ వర్క్ షాప్ ను జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ లాంఛనంగా ప్రారంభించి, సాంకేతికత పరిజ్ఞానం యొక్క మార్పుకు అనుగుణంగా, ముఖ్యంగా కంటెంట్ రైటింగ్ వృత్తిపై కృత్రిమ మేధస్సు ప్రభావాన్ని స్వీకరించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యశాల ప్రాంగణ నియామకాలకు సిద్ధం కావడం గురించి మాత్రమే కాదని, కాలానుగుణంగా అభివృద్ధి చెందడం గురించన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాణించాల ని ఆయన విద్యార్థులకు సూచించారు. కెరీర్ గైడెన్స్ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ మమతా రెడ్డి మాట్లాడుతూ, కొత్త సాంకేతికతలను స్వీకరించడం యొక్క ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావించారు. 'మిమ్మల్ని ప్రత్యేకంగా నిలబెట్టే ఒక ప్రత్యేక ఆలోచనా విధానాన్ని మీరు అభివృద్ధి చేసుకోవడం చాలా ముఖ్యం' అని ఆమె హితబోధ చేశారు.ఈ కార్యశాల నిరంతర అభ్యాస సంస్కృతిని పెంపొందించడంలో నిర్వాహకుల దూరదృష్టికి నిదర్శనంగా ఆమె అభివర్ణించారు.మొదటి సెషన్ రిసోర్స్ పర్సన్ గా జియో మారియా పాల్గొని, కంటెంట్ రైటింగ్ ప్రాథమిక అంశాలు, కంటెంట్ రకాల, ఎస్ఈవో టెక్నిక్ వంటి కీలక అంశాలను విద్యార్థులకు పరిచయం చేశారు. తరువాతి రెండు సెషన్లలో కంటెంట్ కమ్యూనికేషన్, వ్యక్తిగత బ్రాండింగ్ వంటి వాటిని వివరించారు. మరో మూడు రోజులు కొనసాగే ఈ కార్యక్రమంలో పరిశ్రమ నిపుణులు పాల్గొని ఆయా అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్, మీడియా స్టడీస్ విభాగాధిపతి ఎస్ ఆర్ సంజీవ్ కుమార్ తదితరులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. కంటెంట్ రైటింగ్ పరిశ్రమ యొక్క సవాళ్లు, అవకాశాలకు సిద్ధం చేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో దాదాపు 40 మంది యూజీ, పీజీ విద్యార్థులు పాల్గొంటున్నారు.



# అభివృద్ధిలో ముందుంచడమే లక్ష్యం : కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి




సనత్ నగర్, మేజర్ న్యూస్ : సనత్ నగర్ డివిజన్ ను అభివృద్ధిలో ముందుంచడమే తన లక్ష్యమని సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని ఎస్సార్టీ కాలనీలో రూ.28లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆమె మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చొరవతో రోడ్డు పనులను ప్రారంభించామన్నారు. గతంలో కూడా ఎన్నో అభివృద్ధి పనులను చేశామని గుర్తు చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తూ డివిజన్ ను ప్రగతి పథంలో తీసుకెళ్ళడానికి తాను శక్తి మేరకు పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సనత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, జిహెచ్ఎంసీ డీఈ సాయి సందీప్, ఏఈ జమీల్ పాషా, బిఆర్ఎస్ నాయకులు రాజేశ్ ముదిరాజ్, రాజు, సఫీ, సమీవుల్లాహ్, జమీర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పరిణత వాణి అనుభవాల గుచ్ఛం : డాక్టర్ మామిడి హరికృష్ణ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ సారస్వత పరిషత్తు 31 సంవత్సరాలుగా తెలుగు భాషా సాహితీ ప్రముఖుల ప్రసంగాలు ఏర్పాటు చేస్తూ వాటిని పుస్తక రూపంలో వెలువరిస్తుందని, ఈ పరిణత వాణి పెద్దల అనుభవాల సంపుటి అని సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో మంగళవారం సాయంత్రం పరిషత్తు ప్రసరించిన పరిణత వాణి ప్రసంగాల 11వ సంపుటిని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. వ్యక్తి కవిగా, రచయితగా మారడానికి పడిన శ్రమ, ఎదుర్కొన్న కష్టాలు, సాధించిన విజయాలు వాటి ద్వారా అందించే సందేశం 100 పుస్తకాలు చదివినా కూడా లభించదని హరికృష్ణ తెలిపారు ఇటువంటి వినూత్న కార్యక్రమాన్ని 1993 నుంచి నిరంతరంగా కొనసాగిస్తూ ప్రసంగవ్యాసాలను ఇప్పటికీ 11 సంపుటాలుగా వెలువరించేందుకు పరిషత్తు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ.. ఎప్పుడు కొత్తదనం కోసం తపించే పరిషత్తు నాటి అధ్యక్షులు జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి ప్రారంభించిన తెలుగు భాషా ,సాహితీ ప్రముఖుల స్ఫూర్తిదాయక ప్రసంగాల కార్యక్రమాన్ని కొనసాగిస్తూ పుస్తక రూపంలోనూ అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో పరిణత వాణి



ప్రసంగాలు చేసిన ప్రముఖ కవి రచయితలు డాక్టర్ పురుషోత్తమాచార్య, శీలా సుభద్రాదేవి, జూపాక సుభద్ర ,స్వాతి, శ్రీపాద వై ముకుంద రామారావు, డాక్టర్ జి చెన్నకేశవరెడ్డి కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. సలీం, పరవస్తు లోకేశ్వర్, డాక్టర్ వాడ్రేవు వీరలక్ష్మి, దేవి హాజరు కాలేకపోయారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగత ఉపన్యాసం చేశారు. ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిల్మా నాయక్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

# అక్రమార్కులకు అండగా నిలిచే ఎమ్మార్వోను తక్షణమే సస్పెండ్ చేయాలి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బడా బిల్డర్లకి, టిఆర్ఎస్ పార్టీ నాయకులకు అవినీతి, అక్రమార్కులకు అండగా నిలిచే ఎమ్మార్వో ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆకుల సతీష్ కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి నందు సర్వేనెంబర్ 453 లో ఆకృతి కన్స్ట్రక్షన్ 1700 గజాల్లో హెచ్ఎండిఏ నుంచి నిర్మాణాల అనుమతులు పొందడం సహజమే, కానీ ఈ ఆకృతి కన్స్ట్రక్షన్ భవన నిర్మాణానికి అప్రోచ్ రోడ్ గా ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 454 చూపిస్తూ అనుమతులు పొందడంపై గత2 సంవత్సరంలుగా ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్, హెచ్ఎండిఏ అధికారులకి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం శూన్యమని అన్నారు. కారణం ఆకృతి కన్స్ట్రక్షన్ యజమాని నిజాంపేట్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కావడమే కాకుండా కుత్బుల్లాపూర్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు కావడం వల్లనే అనుమతులు రావడం, అక్రమ నిర్మాణంపై అధికారులు చర్యలు తీసుకోకుండా స్థానిక ఎమ్మెల్యే కాపాడుతూ వస్తున్నారన్నారు. ఆకృతి కన్స్ట్రక్షన్ అప్రోచ్ రోడ్డుగా చూపించుకుంటున్నా



సర్వేనెంబర్ 454 ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేయమని గతంలో లెటర్ రాయడం మళ్ళీ ఏమైందో తెలియదు కానీ జనవరి 2025 సంవత్సరంలో ఆకృతి కన్స్ట్రక్షన్ కి అప్రోచ్ రోడ్ ఇవ్వడానికి 64 గజాలు స్థలం విషయంలో ఎలాంటి అభ్యంతరాలు లేవంటూ పై అధికారులకు లెటర్ రాయడంపై చూస్తేనే ఇట్లాంటి ప్రస్తుత ఎమ్మార్వో 2023 ఆగస్టు నుంచి ఇప్పటివరకు వివిధ సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూముల ఆక్రమణ వాటిపై మెతక చర్యలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఆకృతి కన్స్ట్రక్షన్ కి అప్రోచ్ రోడ్డు కోసం రెవెన్యూ అధికారులు అనుమతి ఇస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఇప్పటికైనా ఆకృతి కన్స్ట్రక్షన్కు సరైన అప్రోచ్ రోడ్డు లేనందువల్ల తప్పుడు అనుమతులు తీసుకోవడంపై తక్షణమే చర్యలు తీసుకొని హెచ్ ఎండిఎ అధికారులు ఆకృతి కన్స్ట్రక్షన్ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆగం పాండు, ఆకుల సతీష్, అమలేశ్వరి, అరుణ్ రావు, ముఖేష్, సుధాకర్ రెడ్డి, కవితా రెడ్డి, పాండు, ఎల్ల స్వామి, ముఖేష్, శ్యామ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవానికి కూన శ్రీశైలం గౌడ్‌కి ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : గాజులరామారం, షాపూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంగళ వారం కూన శ్రీశైలం గౌడ్ ని కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, షాపూర్ నగర్ లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మర్పన దినోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాలని కూన శ్రీశైలం గౌడ్ ని సభ్యులు ఆహ్వానించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ వారి ఆహ్వానన్ని స్వీకరించి, వైశ్యకుల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ పవన్ కుమార్ గుప్తా, షాపూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ వాస శ్రీనివాస్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ గుప్తా, శంకర్ గుప్తా, ప్రభాకర్ గుప్తా, జగదీష్, మూర్తి, సంతోష్, శేఖర్, ఉప్పలయ్య, హర్ష, ప్రియాంక, కవిత, గీత, మమత తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులపై ట్రాఫిక్ పోలీసుల తీరుపై డిజిపికి వినతిపత్రం

### లష్కర్ జిల్లా సమితి అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నగరంలో ట్రాఫిక్ పోలీసులు ఆపరేషన్ రోప్ పేరుతో వీధి వ్యాపారులను రోడ్డు పాలు చేస్తున్న చర్యలను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ కు లష్కర్ జిల్లా సాధన సమితి ప్రతినిధి బృందం మంగళవారం నుండి వీధి వ్యాపారం చేస్తూ తమ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల పట్ల ట్రాఫిక్ పోలీసులు విచక్షణ రహితంగా వ్యవహరిస్తున్నారని ఈ విషయంలో డీజీపీ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో హైదరాబాద్ సీపీ కి తగు ఆదేశాలు జారీ చేస్తానని డీజీపీ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. డీజీపీని కలిసిన వారిలో బాలరాజ్ యాదవ్, మిట్టపల్లి బాబురావు, జగదీష్ గౌడ్, కృష్ణ ముదిరాజ అశోక్ చారి, అజీజ్, శైలందర్, రవీందర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సత్కారాలు



ముషీరాబాద్,మేజర్న్యూస్ :కళానిలయం సంస్థ ఆధ్వర్యంలో ఫణిభార్గవ యాదిలో కార్యక్రమం త్యాగరాయగానసభలో ఘనంగా జరిగింది. పలువురు జర్నలిస్టులకు, విద్యార్థులకు ఫణిభార్గవ జయంతిని పురస్కరించుకుని నగదు పురస్కారాలను ప్రదానం చేసారు. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాఆచారి ముఖ్యఅతిథిగా హాజరై పురస్కార గ్రహీతలను సత్కరించి అభినందించారు. సీనియర్ జర్నలిస్టు వినయ్‌కుమార్‌ను ఆత్మీయంగా సత్కరించారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన మధుయాష్కి..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గౌడ ఐక్య సాధన సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ ఉద్యమ నేత, మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మెన్ మధుయాస్కి గౌడ్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ దొమ్మాటా వెంకటేష్ ప్రజా పతి,జాతీయ బి. సి.సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోల జనార్దన్ గౌడ్ ,చేనేత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుస్స యాదగిరి నేత,విద్యా సంస్థల అధినేత దర్గా భరత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఏఐసీసీ కార్యదర్శిని కలిసిన హైదరాబాద్ కాంగ్రెస్ నేతలు



చార్మినార్, మేజర్ న్యూస్: ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి సెక్రటరీ పి. సీ. విష్ణునాథ్ తో కాంగ్రెస్ నియోజ కవర్గాల భేటీ అయ్యారు. మంగళ వారం నాడు నగరానికి విచ్చేసిన ఏఐసీసీ సెక్రటరీ పి. సీ. విష్ణునాథ్ గారిని బహదూర్పురా, చార్మినార్, యాకాత్పురా నియోజకవర్గాల ఇంచార్జిలు పులిపాటిక్ రాజేశ్ కుమార్, ముజీబ్ ఉల్లాహ్ షరీఫ్ మరియు రవి రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పరిస్థితి గురుంచి వివరిస్తూ వినతిపత్రం ఇచ్చి చర్చించారు. తొందర్లో నామినేటెడ్ పదవుల్లో, మరియు పార్టీ పదవుల్లో నియమించేటప్పుడు హైదరాబాద్ పార్లమెంట్ లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులకి తగిన ప్రధానత ఇవ్వాలని కోరారు, దానికి ఏఐసీసీ కార్యదర్శి సానుకూలంగా స్పందిస్తూ హైదరాబాద్ పార్లమెంట్ లోని కాంగ్రెస్ నాయకులకి తగిన ప్రధానత ఇస్తామని హామీ ఇచ్చారు.

# బండి సంజయ్ వాఖ్యలపై యూత్ కాంగ్రెస్ నిరసన

▶▶ సాగర్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం ▶▶ బండి వాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని యూత్ కాంగ్రెస్ నాయకుల డిమాండ్



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃయువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె. శివకుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గం పరిధిలోని హస్తినాపురం సెంట్రల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ, తెలంగాణ పాటల గొంతుక, యుద్ధ నౌక గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అనుచి వాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని తెలంగాణ ప్రజానీకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు బాధ్యతాయుతమైన కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ బాధ్యతతో మాట్లాడాలని హితవు పలికారు. బండి సంజయ్ తన తప్పును తెలుసుకొని క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో తెలంగాణలో తిరగకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటామని యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శశిధర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ ఎస్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ విద్యారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సాయికికేష్, ఎల్బీనగర్ నియోజకవర్గం ఉపాధయక్షులు సాయిరాంరెడ్డి, సామలేటి సాయి, ప్రధాన కార్యదర్శులు దాడి రుత్విక్‌రెడ్డి, మన్నె రాము యాదవ్, దాసు మనోజ్, దుర్గేష్, పలు డివిజన్ల అధ్యక్షులు రమణరెడ్డి, శ్రీనివాస్, మధుగౌడ్, పార్టీ సీనియర్ నాయకులు శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బ్రహ్మరెడ్డి, మధు, బ్రహ్మచారి, యువజన కాంగ్రెస్ నాయకులు పగిడిమర్రి భార్గవ్, రాముగౌడ్, సాయిక్రిష్ణ, వైద్యం, రాజు, కొమ్ము శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి : కార్పొరేటర్ శ్రీనివాసరావు

హైదర్ నగర్ మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు హెూలిస్టిక్ హాస్పిటల్ వద్ద చేపడుతున్న వరద కాలువ పనులు నిమిత్తం జరుగుతున్న పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ అధికారులతో కలసి కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ వరద కాలువ పనులలో డ్రైనేజీ నీరు లీకేజీ జరుగుతున్నదని తెలుసుకొని అధికారులకు సమన్వయంతో పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అదేవిధంగా సమస్యలు శాశ్వత పరిష్కారం దిశగా పనులు జరుగుతున్నందున ప్రజలు సంయమనం పాటించి ట్రాఫిక్ మళ్లింపుల దగ్గర క్రమశిక్షణతో అధికారులకు సహకరించాలని తెలియచేశారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత



ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని సూచించరు. అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ యువజన నాయకులు



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఐఎస్ సదన్ డివిజన్ లోని సింగరేణి చౌరస్తా సిటీ కేఫ్ వద్దా మంగళవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు. యువజన కాంగ్రెస్ నాయకుడు కోట్ల లడ్డు పటేల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దివంగత నేత యుద్దనౌక గద్దర్ పైచేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సింగరేణి కాలనీ సిడి కేఫ్ చౌరస్తా వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. బండి సంజయ్ తక్షణమే యువత్ తెలంగాణ ప్రజానీకానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని లేని పక్షాన బిజెపి నాయకులను బయట తిరుగుని ఇవ్వమని వారికి తగిన బుద్ధి చెప్తామని యువజన కాంగ్రెస్ నాయకుడు కోట్ల లడ్డు పటేల్ హెచ్చరించారు.

## ఫిట్‌నెస్ కోసం ఓపెన్ జిమ్‌లు

- కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం చంపపేట్ డివిజన్ పరిధి రాజి రెడ్డి నగర్ కాలనీ పార్క్ లో ప్రజలకు ఆహ్లాదంతో పాటు ఫిట్నెస్ అందించేందుకు జిహెచ్ఎంసి ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేసిందని వంగా మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజి రెడ్డి నగర్ కాలనీలో రూ. 9.50 లక్ష ల వ్యయంతో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ను చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం, బహిరంగ ప్రదేశాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా వీటిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు అంజి, శివ, రాజిరెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ క్రాంతి కుమార్, సెక్రటరీ బాల్ రెడ్డి, కాలనీ సభ్యులు జై హింద్ రావు, రాజ్ గోపాల్, శశి, బిహారీ ప్రసాద్, శర్మ, శ్రీనివాస్ రెడ్డి, రంగ రెడ్డి, సుభాష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ బే షరతుగా క్షమాపణ చెప్పాలి : గద్దర్ గళం నేతల డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గద్దర్ ను నక్సలైట్ల తో పోల్చి, పద్మా అవార్డు బిజెపి ఇవ్వదంటు అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆయనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని గద్దర్ గళం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో గద్దర్ గళం ఫౌండర్ చైర్మన్ కొల్లూరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పసునూరి రవీందర్, సమ్మిరెడ్డి, కొల్లూరి సత్యనారాయణతో కలిసి జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమ సారధి పాశం యాదగిరి మాట్లాడారు. అమిత్ షాను అవమానించిన అంబేద్కర్, గద్దర్ ను అవమానించిన బండి సంజయ్ కు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని మొదలుపెట్టిందే గద్దర్ అన్నారు. ఆయనను విమర్శించే స్థాయి బిజెపికి లేదని చెప్పారు. బండి సంజయ్ గద్దర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ లో గజ్జల స్వామి నాయకత్వంలో 15 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గద్దర్ గళం సభ్యులు ప్రకటించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి ఎంతో మేలు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



బాలానగర్ మేజర్ న్యూస్ : బాలానగర్ రాజీవ్ గాంధీ నగర్ వెల్ఫేర్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ సేవన్ లో విజేతగా నిలిచిన టీం స్ట్రైకర్స్ అభ్యర్థులను కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ అబ్దుల్ అజీజ్, సెక్రటరీ నరేష్ లను కూడా అభినందిస్తూ క్రీడల పట్ల పిల్లల్లో ప్రోత్సాహం నింపాలని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని యువత క్రీడల్లో దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో రాణించడం మనకు గర్వ కారణమని అన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు స్వాగతం పలికిన నేలపాటి రామారావు

పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు చేరుకున్న రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఐటి శాఖా మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు ఏయిర్ పోర్ట్‌లో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి, లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావడానికి మంత్రి శ్రీధర్ బాబు శ్రమిస్తున్నారని ఈ సందర్భంగా నేలపాటి రామారావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతుందని అన్నారు. నేలపాటి రామారావు ఆధ్వర్యంలో మంత్రికి స్వాగతం పలికిన వారిలో లక్ష్మణ్, యువిఎన్ బాబు, రమణారెడ్డి, విష్ణువర్దన్, వెంకట్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో...షబ్బే మేరాజ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని మసీదు ఇ బిలాల్ ఉల్ఫత్ నగర్ లో సోమవారం రాత్రి "షబ్బే మేరాజ్" ను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మతబోధకులు మౌలానా ఫుర్కాన్ హమీద్ హాజరై, మహ్మద్ ప్రవక్త సందేశాన్ని వినిపించారు. మహ్మద్ ప్రవక్త బోధనలు, సూచించిన మార్గం ఆచరణీయమన్నారు. ముస్లింలు అందరూ ప్రతిరోజూ తప్పనిసరిగా ఐదు సార్లు నమాజ్ చేయాలని సూచించారు. మానవులు అందరూ సమానేమని, అన్ని మతాలు, కులాలు వారికి గౌరవం ఇవ్వాలని సూచించారు. ఆర్థికంగా బాగా ఉన్నవారు, పేదలకు తమ వంతు సహాయం చేస్తూ ఉండాలని, అదే దైవసేవ అన్నారు. ఈ సందర్భంగా ముస్లింలు జాగారం చేశారు.ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు మహ్మద్ హబీబుద్దీన్, ఎంఏఖయ్యూమ్, షౌకత్, ఇమామ్,మనన్, మౌజాన్, మహ్మద్ షరీఫ్, మహ్మద్ ముక్తార్, ఇర్ఫాన్, గౌస్ బా య్, మహ్మద్ సాధిక్, మహ్మద్ అలీము ద్దీన్, మహ్మద్ షమీ తదితరులు పాల్గొన్నారు.

# కర్పూరి ఠాకూర్ స్ఫూర్తితో బీసీలు రాజ్యాధికారం చేజిక్కించుకోవాలి

- బీఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ డా జే పూర్ణచంద్ర రావు
- అడపా దడపా అవార్డులు బీసీలకు,
  అధికారం ఎల్లప్పుడూ అగ్రకులాలకు, ఈ పరిస్థితి మారాలి





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : స్వతంత్ర భారత దేశ చరిత్రలో జననాయక్, భారతరత్న బిరుదాంకితులు కర్పూరి ఠాకూర్ లాంటి మహోన్నత వ్యక్తులు చాలా అరుదని, అసలు అంతటి ఉన్నతభావాలు, పోరాటపటిమ ఉన్న వ్యక్తి ఉండడం కులాధిపత్య రాజకీయాల్లో పైకి రావడం అశ్చర్యమని బహుజన్ సమాజ్ పార్టీ ఏపీ కోఆర్డినేటర్ మరియు రిటైర్డ్ డీజీపీ డా జుజ్జవరపు పూర్ణచంద్ర రావు అభిప్రాయపడ్డారు.మంగళవారం స్థానికి ప్రెస్ క్లబ్ లో బీసీ టైమ్స్, బీసీ సమాజ్ సంయుక్తంగా నిర్వహించిన జననాయక్ భారతరత్న కర్పూరి ఠాకూర్ జయంతి పుస్తకావిష్కరణల్లో అయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం కర్పూరి ఠాకూర్ ని స్ఫూర్తిగా తీసుకుని పోరాడాలి అన్నారు. మాణిక్యాలను వెలికితీసినట్టు, ఇటువంటి బీసీ మాణిక్యాల చరిత్రను మనం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి అని చెప్పారు. "మంగలి సామాజిక వర్గంలో పుట్టి ముఖ్యమంత్రి అవడం అనేది చాలా గొప్ప విషయం. నేడు బీసీలను అణగదొక్కి, అధికారంలోకి రాకుండా చేస్తున్న పరిస్థితుల్లో కర్పూరి ఠాకూర్ జీవితం మార్గదర్శకం కావాలి. కేవలం కొన్ని కులాల చేతిలో చిక్కిన అధికారాన్ని బీసీలకు ఇవ్వకుండా జరుగుతున్న కుట్రలపై బీసీ సమాజం మేలుకోవాలి. కేవలం కొన్ని కొన్ని అవార్డులు మనకు ఇచ్చేసి అధికారం వారితో ఉంచుకుని పద్దతి మారాలి. నేడు బీసీ సమాజం కలిసికట్టుగా మనం బీసీలం, మనమందరం బీసీలం అని చెప్పుకోవాలి. అగ్రకులాల పాలకులకు ఇదే హెచ్చరిక, అణగారిన కులాలకు అధికారం పంచండి, లేకపోతే వారి తిరుగుబాటు తట్టుకోలేరు."నేడు అగ్రకులాలు కుట్రతో, వారికి వారే ఈ డబ్ల్యూఎస్ అంటూ రిజర్వేషన్లు సంపాదించుకోవడం, వాటిని మోడీలాంటి వారు ముందుండి సులువుగా అందించడం అత్యంత దారుణం. 50 శాతం ఉన్న బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలంటే సవాలక్ష షరతులు పెట్టె సర్కారు అగ్రకులాలకు మాత్రం పది శాతం ఎంతో సులువుగా ఇచ్చేశారు. ఇటువంటి విధానాలు మారాలంటే బీసీలు అధికారం చేజిక్కించుకోవాలి. రాజ్యాంగాన్ని కుళ్ళబొడిచే శక్తులను అడ్డుకొవాలంటే బీసీల సంఖ్య అసెంబ్లీల్లో పెరగాలి. నాడు బ్రిటిష్ కాలంలో, గ్రామాల్లో అగ్రకులాల మాటే చెలామణి అయ్యేది. నేడు స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా ఇదే పరిస్థితి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో రెడ్డి, కమ్మ, వెలమలు వెనకుండి కుల రాజ్యాంగా లను నడుపుతున్నారు. ఆ రోజే కర్పూరి ఠాకూర్ ఇలాంటివి గమనించి,సామజిక న్యాయం, సమానత్వం ఉండాలని, నిస్వార్థంగా ఆలోచించారు. కానీ ఆయన్ను కూడా అగ్రకులాలు, కులదురహంకారం ఉన్న నేతలు పదవి నుండి దించారు అన్నారు." ఈ సందర్భంగా డా. రావు కులగణన డిమాండ్ పై అటు కేంద్ర సర్కారును, ఇటు ఆంధ్ర ప్రదేశ్ కూటమి సర్కారుపై విరుచుకుపడ్డారు. "బిరుదులు కాదు, కులగణన కావాలి, అధికారాన్ని పంచాలి. కేంద్రంలో కులగణనపై మాట్లాడే కాంగ్రెస్ కూడ ఏపీలో కులగణనపై నోరు మెదపదు. అందుకే బీసీల్లో చైతన్యం పెరుగుతోంది, ఐక్యత పెరుగుతోంది. ఇది రానున్న రోజుల్లో తీవ్రమై ప్రభుత్వాలను కూలుస్తుంది."ఈ కార్యక్రమంలో బీసీ టైమ్స్ సంగెం సూర్యారావు, పల్లె సత్యం వంశరాజ్, అధ్యక్షులు, జెఎంబిసి, జెఎంటి సంక్షేమ సంఘం, అన్నవరపు బ్రహ్మయ్య తదితరులు ప్రసంగించారు.

## వంశీ మిత్ర నాట్య మండలి రెండు పద్యనాటకాల ప్రదర్శన



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర టీఈ నాటక అభివృద్ధి సంస్థ సహకారంతో వంశీమిత్ర నాట్యమండలి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నాటక ప్రదర్శనలు జరిగాయి.కో-ఆపరేటివ్ బ్యాంక్‌కాలనీ,నాగోల్‌లో ఈ ప్రదర్శన జరిగింది. భక్త చింతామణి, సత్యహరిశ్చంద్రీయం పద్యనాటకాలను ప్రదర్శించారు. జి.వసుంధర హైదరాబాద్ డిప్యూటి కలెక్టర్,డా.సీహెచ్ శూలపాణి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.డా.కొట్టే వెంకటాచార్యులు,పొన్నం శ్రీనివాసరావులు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. బాలక్రిష్ణ, వీఆర్‌కోటి, పొత్తూరి సుబ్బారావు, రాజనాల సత్య, పెమ్మరాజు సావిత్రి,టీవీరంగయ్య, శ్రీనివాసరావు, ఎం.అశోక్‌కుమార్,జి.శరత్‌రెడ్డి-అతిథులుగా హాజరై నటీన టులను అభినందించారు.

# వాడినపూలే వికసించెనే...!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'వాడిన పూలే వికసించెనే' అంటూ గాయకుడు రవిమన్యు పాటలను మధురంగా ఆలపంచారు. టౌన్‌ప్లానింగ్ (జీహెచ్‌ఎంసీ)మాజీ అధికారిగా, చిత్రకారునిగా కీర్తిపొందిన రవిమన్యు పద్యగానంలోనే గాక హృద్యమైన పాటలను మధురంగా ఆలపించారు.త్యాగరాయగానసభలో జరిగిన ఈ సభలో గాంధీపుట్టిన దేశమా ఇది, రానని రాలేనని ఊరికే అంటావు -పాటలను పాడారు. సింగర్ నారాయణ ను ఈ సందర్భంగా గాయకుడు రవిమన్యు సత్కరించారు. మాస్టర్ వేణు, రామలక్ష్మి పాటలను ఆలపించారు.

## 'నూరేండ్ల నా ఊరు- దీర్ఘ కావ్యం ఆవిష్కరణ ప్రభుత్వమే నిర్వహించాలి'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : వరంగల్ శ్రీనివాస్ 20యేళ్ళపాటు పరిశోధించి రెండు తెలుగు రాష్ట్రాల్లో పలు గ్రామాలను సందర్శించి రాసిన 243 చరణాల దీర్ఘకావ్యం (పాట) ఆవిష్కరణ ఫిబ్రవరిలో జరుగనుంది. ఈ సందర్భంగా 243మంది గాయనీ గాయకులచే పాటనురికార్డు చేయడం, దృశ్యమానం చేయడం జరుగుతుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించిన నూతన గాయనీ గాయకుల ఎంపిక కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈపాటను(కావ్యాన్ని )రాష్ట్ర సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రప్రభుత్వమే సొంత ఖర్చులతో పుస్తకాన్ని ముద్రించి ఆవిష్కరించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.

# క్రికెట్‌పై శిక్షణ



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రికెట్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అమెరికా నుండి అంతర్జాతీయ క్రికెట్ ఆటగాడు ఫజల్ ఆలం క్రికెట్‌లో అధునాతన ఆట నైపుణ్యాలపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతర్జాతీయ క్రికెట్‌లో తన అపారమైన అనుభవాన్ని ఆయన పంచుకున్నారు. విద్యార్థులు అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఆయన ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 23, 2025 వరకు శ్రీలంకలో జరగనున్న 050 ప్రపంచ కప్‌లో పాల్గొనబోతున్నారు. ఈ కార్యక్రమంపై ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు సంతోషాన్ని వ్యక్తం చేసింది. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత అతిథికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బోధనా సిబ్బంది, విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.




## దావోస్‌లో ప్రముఖ వ్యక్తిగా వాల్గో ఇన్‌ఫ్రా సీఈఓగా శ్రీధర్ రావు



అమీర్ పేట,మేజర్ న్యూస్:స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన 55వ ప్రపంచ ఆర్థిక వేదిక (దావోస్ 2025)లో ప్రముఖ వ్యక్తిగా వాల్గో ఇన్‌ఫ్రా సీఈఓగా శ్రీధర్ రావు వినూత్న కార్యక్రమాల ద్వారా సాంకేతికత భవిష్యత్తుపై జరిగిన చర్చలతో చెరగని ముద్ర వేశారని ఆయన ప్రతినిధులు వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారత్ కు కీలకమైన పెట్టుబడులను ఆకర్షించడంలో శ్రీధర్ రావు చేసిన కృషికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇతర కేంద్ర మంత్రులు అధికారులు సహా వివిధ నాయకుల నుండి గుర్తింపు లభించిందన్నారు.అంతర్జాతీయ భాగస్వామ్యాల పట్ల ఆయన సామర్థ్యం తెలిపే ఒక ముఖ్యమైన చర్యగా,అమెజాన్ సీఈఓ ఆండీ జాస్సీ, వాల్మార్ట్ ఇంక్ సీఈఓ డగ్ మెక్‌మిల్లన్ వంటి ప్రభావవంతమైన సీఈఓలతో ప్యానెల్ సమావేశాలను శ్రీధర్ రావు నిర్వహించడం ఒక్క మైలు రాయి గా నిలుస్తుందని తెలిపారు. ఈ చర్చల సమయంలో భారతదేశంలోని ప్రతి గ్రామానికి ఆప్టికల్ ఫైబర్ కనెక్టివిటీని విస్తరించే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాలకు అమెజాన్ ఫ్లిప్‌కార్ట్ ఆన్‌లైన్ డెలివరీ సేవలను పరిచయం చేసే ప్రణాళికలను ఆయన అన్వేషించారన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో యాక్సెసిబిలిటీ డిజిటల్ సేవలను పెంచడానికి ఆయన చేసిన ప్రయత్నాలు జీవితాలను మార్చుడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.అదనంగా శ్రీధర్ రావు ఉన్నత స్థాయి కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) బోర్డు సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి వ్యాపారవేత్తలతో చర్చలలో పాల్గొన్న సమావేశంలో,దేశంలో సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించడానికి ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి వ్యూహాత్మక అవకాశాలను ఆయన చర్చించారని తెలిపారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలి : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయంలో వసతులు కల్పించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. మంగళవారం ఆలయ కమిటీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు బుచ్చిరెడ్డి, రాజు, వేణు, కళ్యాణ్, టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్ లు నర్సారెడ్డి భూపతిరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.

# సమస్యల పరిష్కారం కోసం మల్‌రెడ్డి రాంరెడ్డిని కలిసిన ఆటో డ్రైవర్లు

▶▶ అధికారులతో మాట్లాడి 24 గంటల్లో సమస్యను పరిష్కరించిన మల్‌రెడ్డి ▶▶ హర్షం వ్యక్తం చేస్తు మల్‌రెడ్డి రాంరెడ్డిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన ఆటో డ్రైవర్లు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్, ఎల్బీనగర్ నుండి ఐఎస్ సదన్ వరకు ఆటో సేవలు అందిస్తూ జీవనాదారాన్ని కొనసాగిస్తున్న సుమారు 3 వందల మంది ఆటో డ్రైవర్లు సోమవారం రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. కొన్ని రోజులుగా ట్రాఫిక్ పరిమితుల కారణంగా ఎస్.ఎన్ రెడ్డి గార్డెన్, గ్రీన్ పార్క్ కాలనీ వరకు మాత్రమే సేవలు అదించాల్సి రావడంతో ప్రయాణీకుల సంఖ్య తగ్గి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న ఆటో డ్రైవర్లు తమ సమస్యను మల్‌రెడ్డి రాంరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మల్‌రెడ్డి రాంరెడ్డి తక్షణమే పోలీస్ అధికారులతో చర్చించి డ్రైవర్ల అవసరాలను వివరించి సమస్యను పరిష్కరిచేందుకు చొరవ చూపారు. అతని కృషితో డ్రైవర్లు మళ్లీ ఐఎస్ సదన్ వరకు సేవలు అందించడానికి అనుమతి పొందారు. దీంతో వారి ఆర్థిక ఇబ్బందులు దూరమయ్యాయి. తమ సమస్యను 24 గంటల్లోనే పరిస్కరించిన మల్‌రెడ్డి రాంరెడ్డి సేవలపై ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేస్తు ఆయన సహాయ సహకారాల వల్ల తమ కుటుంబాలు మళ్లీ ఆర్థికంగా స్థిరత సాధిస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మల్‌రెడ్డి రాంరెడ్డి వేగవంతమైన చర్యలతో పాటు ఆయన సమర్ద నేతృత్వాన్ని ప్రత్యేకంగా ప్రశంసిస్తు భవిష్యత్తులో మల్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు సంతోష్ యాదవ్, శ్రీకాంత్, కాటం, చాన్ పాష, అజీమ్, మహేందర్, నర్సింహ్మా, లింగం తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు గౌడ్‌కు శుభాభినందనల వెల్లువ

**కాంగ్రెస్ పార్టీలోనే ఉజ్వల భవిష్యత్ : జీడి సంపత్ కుమార్ గౌడ్**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బోయినపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆనంద్ బాబు గౌడ్ ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి డివిజన్ అధ్య క్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాభినందనలు తెలిపారు.ఈ సంద ర్భంగా జీడి సంపత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..బోయినపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఆనంద్ బాబు గౌడ్ నియమితులు కావడం తమందరికి ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజలకు తన సేవలందించాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ లోనే అన్ని వర్గాలు వారికి సమన్యాయం జరుగుతుందని చెప్పారు. కష్టించి పని చేస్తే కాంగ్రెస్ పార్టీలోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రతి ఒక్క నాయకుడి సేవలను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం విని యోగించుకునేందుకు, తగిన సమయంలో వారికి



సముచిత పదవులను అప్పగిస్తుందని ఆయన తెలిపారు. ఆనంద్ బాబు గౌడ్ కు నామినేటేడ్ పదవి అప్పగించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండగౌడ్, రాంపల్లి మధుగౌడ్,సానాధి శంకర్, సురేష్ సింగ్, నారాయణ గౌడ్,చిట్టి, శ్రీశైలం, చారి,రాజు, మల్లేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సంకీర్తన అకాడమీ వార్షికోత్సవం



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీ వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో సంగీత గురువు ఎమ్. సత్యవతి , కృష్ణా రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన సంకీర్తన అకాడమీ ఆఫ్ మ్యూజిక్ 7 వ వార్షికోత్సవం కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించాడు. అనంతరం చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ

నేటి ఆధునిక కాలంలో పిల్లలకు చక్కని సంగీతం, సంస్కారం నేర్పించడానికి, మహిళామణులకు తమ రోజు వారి ఒత్తిడి నుండి ఆధ్యాత్మికత, ఉత్సాహం కలగలిపిన చక్కని వ్యాపకంగా ఈ సంగీత తరగతులు ఎంతో ఉపయోగ పడుతున్నాయని అన్నారు.శాస్త్రీయ సంగీత గీతాలు, అన్నమాచార్య కీర్తనలు, ఆధ్యాత్మిక గీతాలతో శ్రోతలను అలరించారు.

ప్రత్యేక అతిథులుగా హాజరైన పంజాబ్ నేషనల్ బ్యాంక్

రిటైర్డ్ మేనేజర్ నరసింగా రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంగీత గురువు నూకల జగదీశ్వరి , సోమయాజులు , యాదవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మైసయ్య , సత్యనారాయణ , వెంకటేశ్వరులు , కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఎన్. మాధవ రెడ్డి , తబలా వాద్యకారులు గంగాధర్, ఇతర సంగీత వాద్యకారులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణ, క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా మాలలు ఉద్యమించాలి : డా. వి. ఎల్. రాజు పిలుపు

హైదరాబాద్ /మేజర్ న్యూస్ :ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా పోరాటం ఉధృతం చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్. వి. ఎల్. రాజు, మాలలకు పిలుపు ఇచ్చారు. మంగళవారం పాయకరావుపేట. అంబేద్కర్ నగర్ లోని పరివర్తన నిలయం లో జరిగిన మాలమహానాడు రాష్ట్ర నాయకుల సమావేశం లో, డాక్టర్. వి ఎల్. రాజు మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ చేయడానికి మోడీ. చంద్రబాబు. రేవంత్ రెడ్డి, సర్కార్ లు ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపి%శీ%చారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే,మాల. మాదిగ. రెల్లి లతో పాటు జాబితా లోని 59 కులాలకు విద్యా. ఉద్యోగం. ఇతర సామాజిక జీవన రంగాలలో నష్టం జరుగుతుందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఉమ్మడి రిజర్వేషన్ లను, వర్గీకరణ పేరుతో ద్వ%శీ%సం చేయడం ద్వారా మొత్తం రిజర్వేషన్ ల ద్వారా చేకూరిన, అవకాశాలను రద్దు చేయడానికి మనువాద పాలకులు,అన్ని అగ్రకుల పార్టీ లు, సామాజిక కుట్రలు కు పాల్పడుతున్నారని, విమ ర్శించారు,రాజ్యాంగం లోని ఆర్టికల్ 341.338 క్లాజ్ 9 నిబంధనలకు వ్యతిరేకంగా, కేంద్రం,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు దళిత జాతులను విచ్చిన్నం చేసి బానిసలుగా మార్చడానికి ప్రయత్నం చేస్తు న్నారన్నారు. ఈ అంశం పైన సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు వెనుక ప్రధాని నరేంద్ర మోడీ, %=ూ% హస్తం ఉన్నదని ఆరోపించారు. గందరగోళ తీర్పు పై భారత పార్లమెంట్ లో చర్చ జరగాలని కేంద్ర సర్కార్ ను డిమాండ్ చేసారు.ఎస్సి వర్గీకరణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన కమిషన్ ల సిపారసు లను అమలు చేయొద్దని ఆయన డిమాండ్



చేసారు.అంశం పై ఇప్పటికే మాలమహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర హై కోర్ట్ లో %బ్రొ చీూ% : 91 అఫ్ 2025 పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని డా. వి. ఎల్. రాజు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ. క్రిమిలేయర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి నెలాఖరు లో ఆంధ్రప్రదేశ్ లోని పాయకరావుపేట లో మాలల సమర భేరి సభ, ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. సందర్బంగా మాలమహానాడు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గా గొడిచర్ల గ్రామానికి చెందిన బి%ూ%దడి రాజేష్ ను నియమిస్తూ నియామకం ఉత్తరువును అందచేశారు. కార్యక్రమం లో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు.పులి. పాండు రాజు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు మీలా. గోపి.దాసరి రామచంద్రరావు. రాష్ట్ర అధికార ప్రతినిధి బోడపాటి రమణ బాబు.అనకాపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు తట్టా శ్రీనివాసరావు. పాయకరావుపేట అసెంబ్లీ ఇంచార్జ్ బడుగు అచ్చరావు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బందిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి : ఎస్.జి.ఎస్ దామోదర్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ ఎస్.జి.ఎస్ పై జరిగిన దాడిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ దామోదర్ డిమాండ్ చేశారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటి ఉద్యోగుల సెంట్రల్ అధ్యక్షులు, కార్యదర్శి పిలుపు మేరకు కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్.జి.ఎస్ మాట్లాడుతూ ఎస్.జి.ఎస్‌పై దాడి హేయమైన చ ర్య అని, దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మార్కెట్ చైర్ పర్సన్ చెకోలేకర్ లక్ష్మి మాట్లాడుతూ రైతుల ముసుగులో బి.ఆర్.ఎస్ కార్యకర్తలు దాడులు చేయడం సిగ్గు చేటన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంత్‌నగర్‌లో పర్యటించిన కార్పోరేటర్ రాగుల

▶▶ సమస్యల పరిష్కారానికి కాలనీ వాసుల వినతి ▶▶ కాలనీ సమస్యలను పరిష్కరించాలంటు అధికారులు, సిబ్బందికి కార్పోరేటర్ సూచన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీ వాసులు కార్పోరేటర్‌కు వివరిస్తు వినతి పత్రం సమర్పించారు. కాలనీలో బిటి రోడ్ల సమస్యలు, స్ట్రీట్ లైట్లు సమస్యలు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, పార్కులలో జిమ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన కార్పోరేటర్ సంబంధిత అధికారులు, సిబ్బందితో మాట్లాడి కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బాలాజీనాద్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థలో సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్థాం

**లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ నర్రి స్వామి కురుమ**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః న్యాయ వ్యవస్థలో సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తామని బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విద్యా వంతులైన న్యాయవాదులు, సామాజిక న్యాయం కోసం పోరాడే వ్యక్తులను గెలిపించాలని, సామాజిక విప్లవం, సామాజిక చైతన్యం విద్యా వంతుల నుంచే మొదలు కావాలని లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నర్రి స్వామి కురుమ తెలిపారు. జనగామ జిల్లా పట్టణ కేంద్రంలో జిల్లా అత్యున్నత న్యాయస్థానం జిల్లా కోర్టు ఆవరణలో లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ క్యాలెండర్‌ను నర్రి స్వామి, జనగామ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్ర రుషి, సంయుక్త కార్యదర్శి మణ్యం సత్తయ్యలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సంయుక్త కార్యదర్శి చంద్రరుషి, సత్తయ్యలు సామాజిక చైతన్యం కోసం నర్రి స్వామి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా బార్ అసోసియేషన్ కార్యవర్గం సిహెచ్. కిరణ్‌కుమార్, శ్రీ హరి దయాకర్‌రెడ్డి, పి. రామక్రిష్ణ, దొమ్మాట సురేష్, బీచరాజు హరిచరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## నయంతా విశ్వవిద్యాలయం తరగతులు ఆగస్టు నుంచి ప్రారంభం



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : మహారాష్ట్ర పూణెలో 6 ఎక రాల విస్తీర్ణంలో 'నయంతా విశ్వవిద్యాలయం' స్థాపిం చబ డింది. ఫిబ్రవరి 2025లో అడ్మిషన్లు ప్రారం భమవు తాయి, తరగతులు ఆగస్టు 2025 నుంచి మొదలవుతాయి. నౌషాద్ ఫోర్బ్స్, క్రిస్ గోపాలకృష్ణన్, నాదిర్ గోద్రెజ్, మేహర్ పుడుమ్జీ, సతీష్ రెడ్డి వంటి ప్రముఖ పారిశ్రామికవేత్తల మద్దతుతో, ఈ విశ్వవిద్యాలయం ప్రపంచ స్థాయి విద్య అందించడమే లక్ష్యంగా ఏర్పడింది. డాక్టర్ రంజన్ బెనర్జీ మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రాక్టికల్ ఇంటర్న్‌షిప్ అనుభవాలు, మల్టీడిసిప్లినరీ ఫౌండేషన్ ప్రోగ్రామ్‌లు అందిస్తామన్నారు.

# స్థానిక సంస్థలు, జిహెచ్ఎంసి ఎన్నికల బరిలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ

- రానున్న స్థానిక సంస్థలు, జిహెచ్ఎంసి ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెడతాం
- యువతను రాజకీయాల్లో ప్రోత్సహిస్తాం
- పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో వందేళ్ల విధ్వంసం
- అమలు కాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది
- గద్దర్ త్యాగాలతోనే బండి, కిషన్ రెడ్డి మంత్రులయ్యారు
- మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్న బిజెపి
- బండి బహిరంగ క్షమాపణ చెప్పాలి
- తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర రవికుమార్ డిమాండ్




హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : తెలంగాణ రాజకీయాలలో పెను మార్పులు తెచ్చేందుకు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రానున్న స్థానిక సంస్థలు, జిహెచ్ఎంసి ఎన్నికల్లో తన అభ్యర్థులను బరిలో నిలుపుతుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర రవికుమార్ పేర్కొన్నారు. నూతన పంథాలో యువతను ప్రోత్సహిస్తూ అవినీతి, అవకాశవాద రాజకీయాలకు చరమగీతం పాడుతామని ఆయన వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర ముఖ్య నాయకులు, వివిధ జిల్లాల నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో సమూల మార్పులు తెచ్చి , ఒక బంగారు వ్యవస్థను సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం 13 నెలల కాలాన్ని అమలు గాని హామీలతో, విజన్ లేని మార్గంలో తెలంగాణను నడిపిస్తున్నదని ఎద్దేవ చేశారు. తుక్కుగూడ సభలో సోనియా గాంధీ ప్రకటించిన మహిళలకు రూ.2500, రూ. 4000 పెన్షన్ ఇవ్వలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణను పాలించే అర్హత లేదని అన్నారు. బిజెపి మతం ముసుగులో ప్రజలను రెచ్చగొడుతూ అధికారంలోకి రావాలని చూస్తున్నదని ఆగ్రహించారు. ఈ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు స్వాతంత్ర సాధనలో సుభాష్ చంద్రబోస్ ఆర్మీలా యువతను కూడ గట్టి, ప్రజల మద్దతుతో అధికారంలోకి వస్తామని తెలిపారు. దీనికై గ్రామం, మండల, జిల్లా స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ బహిరంగణ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సాధనలో ప్రజలను చైతన్యం చేసిన మహనీయుడు గద్దర్ అన్నారు. ఆయనను అవమానించిన బండికి రానున్న ఎన్నికల్లో కరీంనగర్ ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. గద్దర్ త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణలో బండి, కిషన్ రెడ్డిలు కేంద్ర మంత్రులుగా వెలుగుతున్నారన్న విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని రవికుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర, జిల్లాల నాయకులు చెరుకూరి రత్నరాజు, మేకల సారయ్య, ఉప్పుగల్ల సోమన్న, మీదంటి సురేందర్, దాసరి శ్యామ్ రావు, భక్తుల ఉదయ్ కుమార్, కేఎన్ స్వామి ఇమాన్యుల్, జి శామ్యూల్, కె ప్రసంగి, గడ్డం బాబు, కమ్మం స్టీవెన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి ఎంతో మేలు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



బాలానగర్ మేజర్ న్యూస్ :బాలానగర్ రాజీవ్ గాంధీ నగర్ వెల్ఫేర్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ సేవన్ లో విజేతగా నిలిచిన టీం స్ట్రైకర్స్ అభ్యర్థులను కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ అబ్దుల్ అజీజ్, సెక్రటరీ నరేష్ లను కూడా అభినందిస్తూ క్రీడల పట్ల పిల్లల్లో ప్రోత్సాహం నింపాలని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుడ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని యువత క్రీడల్లో దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో రాణించడం మనకు గర్వ కారణమని అన్నారు.

## భవిష్యత్ తరాల కోసం చెరువులను కాపాడుకోవాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : భవిష్యత్ తరాల కోసం చెరువులను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అల్లం చెరువులో మురుగునీరు కలవకుండా చర్యలు చేపట్టి, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా చెరువులను సుందరీకరించాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం 132 డివిజన్ అంగడిపేటలోని అల్లం చెరువును కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ పథకంలో భాగంగా సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరించిన అల్లం చెరువును సమీప కాలనీ వాసులకు ఆహ్లాద వాతావరణాన్ని అందించేందుకు సుందరీకరించామని, ఈ అల్లం చెరువులో మురుగు నీరు కలవకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు అనిల్, పులి మహేష్, కృష్ణ ముదిరాజ్, జి.హెచ్.ఎం.సి. ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, ఏఈ అనురాగ్, వాటర్ వర్క్స్ డీజిఎం రాజేష్, మేనేజర్ అనుషా పాల్గొన్నారు.

## బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: కాలనీలో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని పలువురు బంజారా నాయకులు హయత్ నగర్ సీఐ నాగరాజు, స్థానిక తహసిల్దార్ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బంజారా కాలనీలో కొన్ని రోజుల నుంచి విచ్చలవిడిగా నైట్ అనగా డే అనగా కిరాణం షాప్ లో బెల్ట్ షాప్ నడుపుతున్నారని అన్నారు. కాలనీలో స్థానికులకు ఇబ్బందికరంగా మారిన ఈ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బంజారా నాయకులు మేగవత్ రఘుపతి నాయక్, మూడవత్ ఘశిరం నాయక్, కారంటోత్ పాండు నాయక్, మేగవత్ గోవర్ధన్ నాయక్, వర్త్య బలరాం నాయక్, కొర్ర గోపాల్ నాయక్, మెగావత్ నరేందర్, మేగవత్ శివకుమార్ నాయక్, రామావత్ శంకర్ నాయక్, రామావత్ మకట్లాల్ నాయక్, రామావత్ చిన్య నాయక్, వాంకుడోత్ రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కి చెందిన పగడాల షామిలి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యశాలలో చికిత్స తీసుకున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహనిధికి దరఖాస్తు చేరుకున్నారు. మంజూరైన నగదు రూ. 2,20,000/- రెండు లక్షల ఇరవై వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యుడికి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ నివాసంలో ఆయన చేతుల మీదుగా సిఎంఆర్ఎఫ్ చెక్కు, ఎల్ఓసి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండి ఇబ్రహీం, రాజు యాదవ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'సమ్మోహనం'గా నృత్య ప్రదర్శన..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ(ఎల్లారెడ్డిగూడ, కాప్రా) నృత్యగురువు బోనాల కిరణ్మయి ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన సంప్రదాయ నృత్యప్రదర్శన సమ్మోహన పరిచింది. 'దేవదేవం భజే' నృత్యాంశానికి బాలికల నృత్యం ప్రతిభావంతంగా సాగింది .మంత్రముగ్ధులను చేసింది. ఆముక్త, శ్రీలాస్య, తస్వీక, శరణ్య, సహస్ర, తన్వి, అక్షర, కోశ,చేశ్న, శృతి, దేవిక,స్వాతి, సమ్మోహన, ప్రశంస, సమ్మిమణ ..ఈ నృత్యంలో పాల్గొన్నారు. ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్ర సంస్థ నిర్వహించిన సాంస్కృతిక,సాహితీవేడుకలో సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ బాలికలు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, సినీనటుడు సాయికుమార్ అతిథులుగా పాల్గొని నృత్యాన్ని ప్రదర్శించిన బాలికలను, నృత్యగురువు బోనాల కిరణ్మయిని ప్రశంసించారు.

## నిబంధనలు పాటించాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: వాహన డ్రైవర్లు నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని సీఐ సూర్య నాయక్ సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం నాగోల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నాగోల్ చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్సై రమేశ్, శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు పాల్పడితే సహించేది లేదు

**- కట్టడి చేయాలంటూ ప్రజాప్రతినిధులకు, పార్టీల నేతలకు విజ్ఞప్తి - వినతి పత్రాలు అందించిన కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్**





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జర్నలిస్టుల పేరుతో భవన నిర్మాణదారుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్న పార్టీ నాయకులను కట్టడి చేయాలని శాసనసభ్యులకు రాజకీయ పార్టీల నేతలకు కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికేపూడి గాంధీ, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు మాధవరం కాంతారావు, కూకట్ పల్లి జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ లకు వేరువేరుగా వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులకు డబ్బులు ఇవ్వాలని భవన నిర్మాణ దారులను బెదిరిస్తూ
కొందరు పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాళ్ల వల్ల సమాజంలో జర్నలిస్టుల పట్ల చులకన భావం ఏర్పడుతుందని అన్నారు. మున్సిపల్ అధికారులు, కాలనీల సంక్షేమ సంఘం నేతలు సైతం జర్నలిస్టుల పేరు చెప్పి ఇళ్ల నిర్మాణదారులను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇటు రాజకీయ నాయకులను, అటు అధికారులను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ఎవరైనా వసూళ్లకు పాల్పడొద్దు: గాంధీ

సామాన్యులను ఇబ్బంది పెట్టే విధంగా జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు ఎవరు పాల్పడిన సహించేది లేదని శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ అన్నారు. జర్నలిస్టు సంఘం మూకుమ్మడిగా అందరుకలిసి విజ్ఞప్తి చేయడం హర్షనీయమన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై,తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మంచి పరిణామం: మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమం శుభ పరిణామమని కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. సమాజంలో జర్నలిజం విలువలు దిగజార్చ కుండా ఉండేందుకు కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. మున్సిపల్ అధికారులతో జర్నలిస్టులతో కలిపి ఉమ్మడి సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. జర్నలిస్టులను బద్నాం చేస్తూ డబ్బులు వసూలు చేసే వారు ఎవరైనా సరే వదిలి పెట్టొద్దని చెప్పారు.

అన్ని విధాలుగా సహకరిస్తా: బండి రమేష్

కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ అన్ని విధాలుగా సహకరిస్తానని కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. సామాన్యులను జర్నలిస్టుల పేరుతో ఎవరు ఇబ్బందులు పెట్టినా కూడా సరి అయింది కాదన్నారు. ఇప్పటినుంచైనా ఈ అంశంపై అందరం కలిసికట్టుగా ఎదుర్కొందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు తొట్ల పరమేష్, ఆర్కే దయాసాగర్, మామిడాల రవీందర్ రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎం ఏ కరీం, కార్యదర్శి రంజిత్ కుమార్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు మాణిక్య రెడ్డి, గంగరాజు, నవీన్ రెడ్డి, లక్ష్మణ్, సదా మహేష్, హరిబాబు, నజీర్, నాగరాజు, బంటు ప్రవీణ్, శ్రీనివాస్ యాదవ్, చంద్ర, పవన్, తిరుపతి, భాస్కర్, నర్సింగరావు, వెంకట్రావు, సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వీలైనంత త్వరగా న్యాయం జరుగుతుంది



హైదరాబాద్ మేజర్ న్యూస్ : మనసురాబాద్ సర్వే నెంబర్ 7 లో భూమి కోర్టులో కేస్ నడుస్తున్న సమయంలో కొంతమంది స్థానికులు మరియు నాయకులు పిటిషన్ దారులను తలోభాలకు గురి చేస్తున్నారని హైకోర్టు న్యాయమూర్తి షేక్ జిలాని ఆరోపించారు. మంగళ వారం సైదాబాద్ లోని హైకోర్టు అడ్వకేట్ షేక్ జిలాని కార్యాలయంలో విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ మన్సురాబాద్ సర్వే నెంబర్ 7 లో కేర్ టేకర్ ప్రాపర్టీ అనిఫా బి వైఫ్ ఆఫ్ బురానుద్దీన్ అనీఫా బి పట్టాదారిని డాక్యుమెంట్ నెంబర్1262/1352 ఫసలి తన భూమిని ప్రభుత్వం కస్టడీలో పెడుతున్నట్టు తను బ్రతికున్నంత వరకు హక్కు ఉన్నట్టు తన మరణం అనంతరం పిల్లల పిల్లల వరకు హక్కు ఉంటుందని అలాగే తన భూమిని కౌలుకి ఇచ్చిన ఆ భూమిపై వచ్చిన ఆదాయాన్ని తనకు మరియు ప్రభుత్వానికి చెందుతుందని తెలిపారు.అనిఫా బి 1998 లొ మరణించారు.1954 లొ అనిఫా బి భూమి ని ప్రభుత్వం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి 25 సంవత్సరాలకు లీజ్ కి ఇవ్వడం జరిగింది.కేర్ టేకర్ ప్రాపర్టీని అనిఫా బి మనుమడు యూసఫ్ ఖాన్ మా పూర్వీకుల భూమి కొలిచి ఇవ్వాలని ప్రభుత్వానికి అడగడం జరిగింది. ప్రభుత్వం నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో హైకోర్టులో యూసఫ్ ఖాన్ పిటిషన్ దాఖలు చేశారు.సర్వే ఆర్డర్ డబ్ల్యూ పి 9067/2011.మరియు డబ్ల్యూ పి 32509/2010 ద్వారా భూమిని కొలవాల్సిందిగా కోరారు.1998 లొ అనిఫా బి మరణించడంతో సర్వే నిలిపివేయడం జరిగింది. తమ భూములు తమకు ఇవ్వాలని హైకోర్టు అడ్వకేట్ షేక్ జిలాని ద్వారా పిడిషన్ వేయడం జరిగింది.అడ్వకేట్ షేక్ జిలాని 25వ తేదీ అర్ధరాత్రి పోలీసులు 26వ రోజు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనకుండా హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది.తనను హౌస్ అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమిటో తెలిపాల్సిందిగా పోలీసులను కోరారు.వీలైనంత త్వరగా కేర్ టేకర్ ప్రాపర్టీని లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తానని అలాగే కొంతమంది స్థానికులు మరియు నాయకుల మాటలు నమ్మి ప్రలోబాలకు గురికావొద్దని హైకోర్టు అడ్వకేట్ షేక్ జిలాని కోరారు.

# గుట్టుగా సాగుతున్న బ్రోతల్ హౌస్‌పై పోలీసుల దాడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బతుకుదెరువు కోసం గుట్టుగా బ్రోతల్ హౌస్ నిర్వహిస్తూ విటులతో సహా పట్టుబడిన ఘటన సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. సుల్తాన్ బజార్ డివిజన్ ఏసిపి శంకర్ ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాసాచారి తెలిపిన సమాచారం ప్రకారం.. ఇస్మామియా బజార్లో పిట్టి రాజేష్ కుమార్ (44), రైసా అనే మహిళ సహకారంతో బ్రోతల్ హౌస్ నిర్వహిస్తున్నాడు. సమాచారం అందిన సిఐ తన సిబ్బందితో కలిసి, బ్రోతల్ హౌస్ పై దాడి చేసి విటుడు వినయ్ సింగ్ (25) తో సహా నిర్వాహకులను అరెస్టు చేశారు. వీరిని మంగళవారం కోర్టు ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు.

# హైదరాబాద్'నాణ్యత సంరక్షణలో అత్యుత్తమం అంకురా హాస్పిటల్ భాగస్వామ్య సంస్థలు

**తల్లి- పిల్లల ఆరోగ్యంలో నర్సుల కోసం ఒక సర్టిఫికేట్ కోర్సు:' ఐఐపిఎచ్**




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్–హైదరాబాద్ తో కలిసి "క్వాలిటీ కేర్‌లో ఎక్సలెన్స్: మదర్‌లో నర్సుల కోసం సర్టిఫికేట్ కోర్సు" అనే ధృవీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ప్రకటించింది. మరియు చైల్డ్ హెల్త్," నర్సింగ్ నిపుణుల కోసం రూపొందించబడింది.రోగి భద్రత, ఇన్ఫెక్షన్ నియంత్రణ కారుణ్య సంరక్షణ వంటి ఆరోగ్య సంరక్షణ యొక్క క్లిష్టమైన అంశాలపై దృష్టి సారించడం ద్వారా నర్సింగ్ సామర్థ్యాలను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఇది అకాల జననాలు, అధిక-ప్రమాద గర్భాలు, అత్యవసర సంరక్షణ మరియు క్రిటికల్ కేర్ అవసరాలు వంటి ప్రత్యేక ఆరోగ్య దృశ్యాలను పరిష్కరించడానికి, తల్లులు పిల్లలకు ప్రత్యేకమైన మరియు ఉన్నతమైన సంరక్షణను అందించడానికి అధునాతన నైపుణ్యాలతో నర్సులను సన్నద్ధం చేయడానికి రూపొందించబడింది. భాగస్వామ్య అభ్యాసం విస్తృత భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ ఈ చొరవ అంకురా నుండి నర్సింగ్ నిపుణులకు అలాగే విస్తృత ఆరోగ్య సంరక్షణ కమ్యూనిటీకి అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమం గురించి అంకురా హాస్పిటల్ వ్యవస్థాపకుడు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాదరావు వున్నం మాట్లాడుతూ, అంకురాలో, మహిళలు పిల్లలకు అత్యంత నాణ్యమైన సంరక్షణను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. అధునాతన శిక్షణ ద్వారా నర్సులకు సాధికారత కల్పించడం ద్వారా, మేము ఆవిష్కరణ, శ్రేష్ఠత అసాధారణమైన ఆరోగ్య సంరక్షణ అనుభవాలను అందించడంలో మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తాము. ఈ కార్యక్రమం పెద్ద సంఖ్యలో నర్సింగ్ నిపుణులకు ప్రయోజనం చేకూరుస్తుందని అంచనా వేయబడింది ఇది సృష్టించే సానుకూల ప్రభావాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తోంది. అంకురా హాస్పిటల్ లోని సీనియర్ పీడియాట్రిషియన్ డాక్టర్ శ్రీకృష్ణ ఆర్ఎస్‌వి ఇలా వ్యాఖ్యానించారు, ఈ భాగస్వామ్యం గురించి నేను చాలా సంతోషిస్తున్నాను. ఇది అలాంటి వాటిలో ఒకటి మరియు తల్లులు పిల్లలు పొందే ఆరోగ్య సంరక్షణ నాణ్యతలో బలంగా ప్రతిబింబిస్తుంది."

హైదరాబాద్‌లోని పబ్లిక్ హెల్త్ ప్రాక్టీస్ అండ్ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ ప్రొఫెసర్ డీన్ డాక్టర్ రాజన్ శుక్లా ఇలా అన్నారు, "తల్లులు పిల్లలకు సానుభూతి నిపుణులైన ఆరోగ్య సంరక్షణ అవసరం. సంరక్షణ నాణ్యతను అభివృద్ధి చేయడంలో వారి జీవితాల్లో అర్ధవంతమైన మార్పును తీసుకురావడంలో అంకురాతో సహకరించడం మాకు నిజంగా గౌరవంగా ఉంది.మహిళలు పిల్లల కోసం అంకురా హాస్పిటల్ ఒక ప్రముఖ ఆరోగ్య సంరక్షణ ప్రదాత, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ఒడిశా అంతటా 14 అత్యాధునిక కేంద్రాల ద్వారా వినూత్నమైన కారుణ్య సంరక్షణను అందిస్తోంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్–హైదరాబాద్ అనేది పరిశోధన, విద్య సహకారాల ద్వారా ప్రజారోగ్యాన్ని అభివృద్ధి చేసే ఒక ప్రధాన సంస్థ.ఈ సహకారం తల్లి మరియు శిశు ఆరోగ్య సంరక్షణలో శ్రేష్ఠతను పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది, నర్సింగ్ నిపుణులు మరియు వారి సంరక్షణలో ఉన్న రోగులకు ప్రయోజనం చేకూరుస్తుంది అని తెలిపారు.

# సినీ అవధానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :అనూసిస్టర్స్ ఆధ్వర్యంలో సినీగీతాల అవధాని, గాయకుడు డా.రహమతుల్లా 205వ అష్టావధానం నిర్వ హించారు.శ్రీముఖి కాంప్లెక్సు,కళావాహిని వేదికపై జరిగింది. ప్రముఖ కవి,సాహితీవేత్త యం. బాలగంగాధరయ్య పృచ్ఛకుడిగా వ్యవ హరించి ఘంటసాల పాటలపై పలు ప్రశ్నలను సంధించారు. రహమతుల్లా అవధానంలో బాలగంగాధరయ్య పృచ్ఛకునిగా వేసిన ప్రశ్నలకు పాటల సమ్మిళితంగా సమాధానం ఇవ్వడం విశేషం!

# గద్దర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బండి సంజయ్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి : ఏఐవైఎఫ్




హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రజా యుద్ధ నౌక గద్దర్ ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆ వ్యాఖ్యలను బండి సంజయ్ వెనక్కి తీసుకుని భేషరతుగా క్షమాపణ చెప్పాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు సంయుక్తంగా మాట్లాడుతూ... సాహిత్య కళారూపం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్య పరుస్తూ.. పోరాడిన గద్దర్ పై అర్థరహితంగా బండి సంజయ్ మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. బీజేపీ నేతలను హత్య చేయించిన గద్దర్ కు అవార్డ్ ఇవ్వాలా అంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ, సోమవారం మీడియా సాక్షిగా మాట్లాడిన సంజయ్ కేంద్ర మంత్రిగా ఉంటూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారన్నారు. బీజేపీ చరిత్ర దేశ ప్రజల కు స్పష్టంగా తెలుసని గాంధీని చంపిన గాడ్సేది బీజేపీ ఆర్ఎస్ఎస్ కాదా అని వారు ప్రశ్నించారు. వాస్తవానికి బీజేపీ ది హత్యారాజకీయాల చరిత్రని వారు ఎద్దేవా చేశారు .దేశంలో హిందూత్వం పేరుతో అణగారిన వర్గాల ప్రజలను గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాలలో మారణహోమం చేసిన బీజేపీ ఈ దేశానికి ప్రమాదమని వారు ఉద్ఘాటించారు. దేశ స్వాతంత్ర్యం లో బీజేపీ పాత్రే లేదని, దేశంలో జరిగిన ఏ పోరాటంలో బీజేపీ పాత్ర లేకున్నా చరిత్రను వక్రీకరించడంలో బీజేపీ నీచ రాజకీయాలు చేస్తూ దేశంలో మత అజెండాను అవలంభిస్తున్నారని అన్నారు. అందుకే బండి సంజయ్ బహిరంగంగా వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణంపై చర్చించిన ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా జనరల్ ఆసుపత్రిని ఏట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం గోషామహల్ పోలీస్ స్టేడియం గ్రౌండ్‌కు తరలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,సి.ఏం. సలహాదారులు వేం నరేందర్‌రెడ్డితోపాటు వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరిలతో ప్రత్యేకంగా సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా నూతనంగా నిర్మిస్తున్న ఉస్మానియా జనరల్ ఆసుపత్రి సుమారు వంద ఏళ్ళవరకు రోగుల,వైద్య నిపుణుల,డాక్టర్ల,వైద్య సిబ్బంది అవసరాలను తీర్చేవిధంగా తగినంత మేరకు పూర్తిగా ఆసుపత్రిని ఆధునీక వసతులతో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాన్ని నిర్మించాలని సి.ఎం. ఏ.రేవంత్‌రెడ్డి సూచించారు. ఆసుపత్రి నూతన భవనం నిర్మాణానికి సంబంధించి ఏవిషయంలోనే రాజీపడొద్దని,అధికారులను సూచించారు. గోషామహల్‌లో ఉస్మానియా ఆసుపత్రి నిర్మానానికి ఈనెల 31వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి భవన నిర్మాణంతోపాటు బోధన సిబ్బంది,విద్యార్థి,విద్యార్థినులకు వేరు,వేరుగా నిర్మించే హాస్టల్ భవనాల విషయంలోను పూర్తి నిబంధనలు పాటించాలని సి.ఎం. ఏ.రేవంత్‌రెడ్డి సూచించారు. ఆసుపత్రి నిర్మాణం,పార్కింగ్,ల్యాండ్ స్కేప్ విషయంలోకూడ పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని,ఆసుపత్రి రాకపోకలు సాగించేలా నలువైపులా రహదారులు ఉండాలని,అవసరమైనచోట ఇతర మార్గాలను కలిపేలా అండర్‌పాస్‌లు నిర్మించాలని సి.ఎం. రేవంత్‌రెడ్డి సూచించారు. ఆసుపత్రికివచ్చే రోగులు, సహాయకులు,విజటర్స్ వాహనాలు నిలిపేందుకు వీలుగా అండర్ గ్రౌండ్‌లో రెండు ఫ్లోర్లలో పార్కింగ్ సదుపాయం ఉండాలని,డార్మిటరి,,ఫైర్ స్టేషన్,క్యాంటీన్,మూత్రశాలలు,ఏస్టీపీలుకూడ అధునీకంగా నిర్మించాలన్నారు. కొన్ని సందర్భల్లో ప్రధానంగా పిల్లలు విదేశాల్లో స్థిరపడిన వారు వచ్చేందుకు రెండు మూడు,రోజులు పడుతుందని,అప్పటవరకు మృతదేహాలను భద్రపరిచేందుకు ఆధునీక సౌకర్యాలతో మార్చ్యూరీ,బాడీ ఫ్రీజింగ్ సదుపాయాలతో నిర్మాణాలు చేపట్టాలన్నారు. అత్యవసర సమయాల్లో రోగుల తరలింపునకు వీలుగా హెలి అంబులెన్స్‌లు వినియోగిస్తున్నందున,హెలీ ప్యాడ్ నిర్మాణంకూడా చేపట్టాలని సి.ఎం. రేవంత్‌రెడ్డి సూచించారు. ఆసుపత్రిలో అడుగుపెట్టగానే ఎంతో ఆహ్లాదకరమైన వాతావరనం కనిపించేలా పరిసరాలను అందంగా పచ్చగా తీర్చిదిద్దాలని,ఆసుపత్రి భవన నిర్మాణాలకు సంబంధించిన నమూనాల్లో పలు మార్పులు,చేర్పులనుకూడ సి.ఎం. ఏ.రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశంలో సూచించినట్లు తెలిసింది.

## హైడ్రా చర్యలను ఖండిస్తున్నాం


**విద్యా సంస్థల అధినేత నల్ల మల్లారెడ్డి,దివ్యానగర్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ వాసులు**



సోమాజిగూడ /మేజర్ న్యూస్ :ఏకపక్ష వైఖరితో మా గోడు వినకుండా, మా పట్టా భూములలోని ప్రహరీ గోడతో పాటు కోట్లు ఖర్చు చేసి అందంగా నిర్మించుకున్న తమ కాలనీ లో డివైడర్లతో సహా పలు నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని విద్యా సంస్థల అధినేత నల్ల మల్లారెడ్డి,దివ్యానగర్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లారెడ్డితో పాటు అసోసియేషన్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, రాజా రెడ్డి,ఉషాకాంత్,ఎం డి హైదర్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీలోని కొర్రముల,కాలివాని సింగరంలోని దివ్యానగర్ ఫేజ్ నెంబర్ 1,2, 3, 4ఎ,4బి ,5ఎ, 5%జ%, 6 లలో 3500 ఫ్లాట్లలో, 300 ఇండ్లలో కాలనీ వాసులు నివాసం ఉంటున్నారని,1989లో రైల్వే, పోస్ట్ ఆఫీస్ లలో పని చేస్తున్న ఉద్యోగులు ఇక్కడ స్థలాలను కొనుగోలు చేసుకొని స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఈ కాలనీ మూడు వైపులా నిర్మానుష్య ప్రదేశం, అటవీ ప్రాంతం ఉండడంతో రక్షణ కోసం చుట్టూ నాలుగు కిలోమీటర్ల మేర ప్రహరీ గోడను నిర్మించుకున్నామని, కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి కాలనీని అందంగా తీర్చిదిద్దుకున్నామని తెలిపారు.ఐతే గత మూడు రోజుల క్రితం కాలనీ వాసుల మనోభావాలకి వ్యతిరేఖంగా, ఏకపక్షంగా వ్యవహారిస్తూ కాలనీ ప్రహరీ గోడ, డివైడర్లను హైడ్రా అధికారులు కూల్చివేశారని తెలిపారు. హైడ్రా కమీషనర్ ను ఇదే విషయమై ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారన్నారు. అక్కడి కొంతమంది స్థానిక నాయకులు చెప్పినట్టు వింటూ మావద్ద మా భూములకు సంబందించిన పత్రాలు అన్ని సరైనవే అని చెప్పినా వినకుండా అన్యాయంగా కూల్చివేతలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ఈ విషయంపై కోర్టును సంప్రదించామని, త్వరలో మరోమారు తన పరువుకు భంగం కలిగేలా హైడ్రా అధికారులు ప్రవర్తించినందున పరువు నష్టం దావా వేయనున్నట్లు మల్లారెడ్డి తెలిపారు.

## ఆపద మిత్ర శిక్షణకు జిల్లాలోని అర్హులైన యువతనుంచి దరఖాస్తులకు ఆహ్వానం : జి. ముకుందరెడ్డి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆపద మిత్ర శిక్షణకు జిల్లాలోని అర్హులైన యువతీ,యువకులనుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్,జిల్లా నోడల్ అధికారి జి. ముకుందరెడ్డి తెలిపారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్,చైర్మన్,ఆపద మిత్ర వారి ఉత్తర్వులమేరకు తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ సూచనల మేరకు ప్రకృతి వైపరీత్యాలైన లాండ స్లైడ్స్,భూకంపాలు,తుఫాన్లు వరదలు మొదలగున్నవి సంభవించినప్పుడు స్వచ్ఛంధంగా సేవ చేయుటకు సన్నద్ధులను సేవ చేయులకు సన్నద్దులను చేయుట మూడు విడతలు శిక్షణ ఇవ్వడానికి నిర్ణయించారన్నారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం,వసతి,శిక్షణ సర్టిఫికేట్‌లను ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన హైదరాబాద్ జిల్లా యువతీ,యువకులనుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు, అభ్యర్థులు 18 సంవత్సరాలు పైబడినవారు కనీసం 7వ తరగతి ఆపైన విద్యార్హతలు (కళాశాల/యూనివర్సిటీ విద్యార్థిని,విద్యార్థులు)ఉత్తీర్ణులైన సేవాభావం కలిగిన స్త్రీ,పురుష అభ్యర్థులు తగిన అర్హులని ఆయన తెలిపారు. అర్హత,ఆసక్తిగల అభ్యర్థులు లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోగల జిల్లా యుజన,క్రీడీ కార్యాలయం,



స్నేహ సిల్వర్ జూబ్లీ భవనంలోని మూడవ అంతస్తులోని కార్యాలయంలో దరఖాస్తు ఫారంలను పొంది, పూర్తి చేసిన దరఖాస్తులను పైన తెలిపిన కార్యాలయంలో ఫిబ్రవరి,2వ తేదిలోపు సమర్పించాలని జిల్లా నోడల్ అధికారి తెలిపారు.

## సెల్ ఫోన్ దొంగల అరెస్ట్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః సెల్ ఫోన్ల చోరీకి పాల్పడుతున్న ఇద్దరు దొంగలను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం సీఐ సూర్య నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ బస్టాండ్, పరిసర ప్రాంతాల్లో నాగోల్ క్రైమ్ సిబ్బంది ఓ కేసు విచారణలో భాగంగా తనిఖీలు చేస్తుండగా, ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని పట్టుకుని విచారించారు. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన దీపక్ ప్రదాన్( 25), ధన్‌రాజ్ (19) ఇద్దరూ బండ్ల గూడ అయ్యప్ప కాలనీలో నివాసం ఉంటున్నారు. కొంతకాలంగా నాగోల్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ బస్టాండ్, వీక్లీ మార్కెట్ల వద్ద తిరుగుతూ పిక్ పాకెటింగ్, దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. వారి నుంచి 16 సెల్ ఫోన్లు, ఫ్యాషన్ ప్రొ బైక్‌ను స్వాధీనం చేసుకుని ఇద్దరినీ అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025: పరిశ్రమ వృద్ధిని ప్రోత్సహించడానికి ఒక దేశం ఒకే ఎక్స్‌పో

### వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025: పరిశ్రమ వృద్ధిని ప్రోత్సహించడానికి భారతదేశ ప్రీమియర్ బిల్డింగ్ మెటీరియల్ ఎక్స్‌పో




హైదరాబాద్, మేజర్‌న్యూస్ః భారతదేశంలో అతిపెద్ద నిర్మాణ సామగ్రి ఎక్స్‌పో అయిన ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025, ఏప్రిల్ 13 నుండి 16, 2025 వరకు న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక యశోభూమి ఎగ్జిబిషన్ మరియు కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుంది. 50,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ ఎక్స్‌పో 150,000 కంటే ఎక్కువ దేశీయ సందర్శకులను మరియు 2,000 కంటే ఎక్కువ అంతర్జాతీయ కొనుగోలుదారులను ఆకర్షించడానికి సిద్ధంగా ఉంది, ఇది ప్రపంచ సహకారాలు మరియు వ్యాపార వృద్ధికి ఒక డైనమిక్ వేదికను సృష్టిస్తుంది.

ఇన్నోవేషన్ మరియు ఎక్సలెన్స్‌ను ప్రదర్శిస్తోంది వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025 బ్రాండ్ అంబాసిడర్, బాలీవుడ్ ఐకాన్ సునీల్ శెట్టి, ఈ అద్భుతమైన చొరవకు తన మద్దతును అందిస్తున్నారు, పరిశ్రమకు దాని ప్రాముఖ్యతను నొక్కి చెబుతున్నారు. వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025లో 600o మంది ఎగ్జిబిటర్లు పాల్గొంటారు, ప్రతి ఒక్కరూ నిర్మాణ సామగ్రిలో అత్యాధునిక ఆవిష్కరణలను తెరపైకి తెస్తారు. స్థిరమైన పరిష్కారాల నుండి డిజిటలైజ్డ్ తయారీ పద్ధతుల వరకు, ఈ ఎక్స్‌పో ఈ రంగంలో భారతదేశం యొక్క పురోగతికి ప్రదర్శనగా ఉంటుందని హామీ ఇస్తుంది, ఇది ప్రపంచ ప్రమాణాలు మరియు డిమాండ్‌లను తీర్చడంలో దేశ ప్రతిభను ప్రతిబింబిస్తుంది.

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహం భారత ప్రభుత్వం, వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ, వాణిజ్య శాఖ మద్దతుతో, వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025 'వన్ నేషన్ వన్ ఎక్స్‌పో'గా ఊహించబడింది, ఇది నిర్మాణ సామగ్రి పరిశ్రమ భవిష్యత్తులో ఒక మైలురాయిగా మారుతుందని హామీ ఇస్తుంది. భారత ప్రభుత్వం, వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ, వాణిజ్య శాఖ మద్దతుతో, వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025 స్థానిక తయారీ మరియు ఆవిష్కరణలను నొక్కి చెబుతుంది. 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' వంటి కీలక ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా మద్దతుతో, భారత ప్రభుత్వం, వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ, వాణిజ్య శాఖ, వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025 మద్దతుతో స్థానిక తయారీ మరియు ఆవిష్కరణలను నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమం భారతదేశ %+ఞా% వృద్ధిని వేగవంతం చేయడం మరియు ఎగుమతి అవకాశాలను విస్తరించడం, ముఖ్యంగా హార్డ్‌వేర్, సిరామిక్స్, లామినేట్‌లు మరియు పెయింట్స్ రంగాలలో లక్ష్యంగా పెట్టుకుంది.

"వైబ్రాంట్ బిల్డ్‌కాన్ 2025 భారతదేశ ఆర్థిక వృద్ధిని నడిపించడంలో, ప్రపంచ భాగస్వామ్యాలను ప్రోత్సహించడంలో మరియు నిర్మాణ సామగ్రి పరిశ్రమలో మన దేశం యొక్క అసమాన సామర్థ్యాలను ప్రదర్శించడంలో ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది" అని కాపెక్సిల్ స్పోక్‌పెస్‌పర్సన్ అన్నారు.

సందర్శకులు మరియు ప్రదర్శనకారులకు అవకాశాలు సందర్శకులకు, వైబ్రాంట్ బిల్డ్‌కాన్ 2025 తాజా ధోరణులను అన్వేషించడానికి, పరిశ్రమ నాయకులతో నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి మరియు భవిష్యత్ మార్కెట్ దిశలపై అంతర్దృష్టులను పొందడానికి అసమానమైన అవకాశాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమం ముఖ్యంగా వినూత్నమైన మరియు ఖర్చుతో కూడుకున్న పరిష్కారాలను కోరుకునే ఆర్కిటెక్ట్‌లు, బిల్డర్లు, ఇంటీరియర్ డిజైనర్లు మరియు సేకరణ నిపుణులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

మరోవైపు, ప్రదర్శనకారులు అంతర్జాతీయ కొనుగోలుదారులు మరియు దేశీయ వాటాదారులతో సహా అత్యంత లక్ష్యంగా ఉన్న ప్రేక్షకులకు గురికావడం ద్వారా ప్రయోజనం పొందుతారు. అర్థవంతమైన వ్యాపార సంబంధాలను పెంపొందించడానికి, ఎగుమతి అవకాశాలను సులభతరం చేయడానికి మరియు పరిశ్రమలో స్థిరమైన పద్ధతుల స్వీకరణను ప్రోత్సహించడానికి ఈ వేదిక రూపొందించబడింది.

"ఈ ప్రదర్శన కేవలం వాణిజ్య కార్యక్రమం కాదుబీ ఇది ఆవిష్కరణ, స్థిరత్వం మరియు సహకారం యొక్క వేడుక. ఇది స్వావలంబన మరియు ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వ భారతదేశాన్ని రూపొందించడంలో నిర్మాణ సామగ్రి రంగం పాత్రను నొక్కి చెబుతుంది.




సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారత ఫుట్‌బాల్‌లో ఓ కొత్త దశ ప్రారంభమైంది. జర్మన్ ఫుట్‌బాల్ అసోసియేషన్ మరియు టెక్నాలజీ దిగ్గజ సంస్థ %ఙజ+% డిజిటల్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం క్రీడను ప్రామాణికంగా అభివృద్ధి చేస్తోంది.ఈ భాగస్వామ్యం డేటా ఇంటెలిజెన్స్ ఆధారంగా క్రీడాభిమానులకు బహుభాషా ప్రత్యక్ష వ్యాఖ్యానం, %ూ×% ఆధారిత వీడియో విశ్లేషణ, మరియు యువ ఆటగాళ్ల గుర్తింపు వంటి పరిష్కారాలను అందిస్తుంది. ఫ్రాంక్‌ఫర్ట్‌లో జరిగిన కార్యక్రమంలో డి.ఎఫ్.బి మీడియా డైరెక్టర్ కే డామ్‌హెూల్జ్, టి. సి.జి డిజిటల్ సి.ఈ. వో దేబ్దాస్ సేన్ తదితరులు పాల్గొన్నారు.ఈ చొరవ భారతీయ ఫుట్‌బాల్ అభిమానులకు మెరుగైన అనుభవాన్ని అందించడమే కాకుండా, యువ ప్రతిభను అభివృద్ధి చేసి ప్రపంచ వేదికపై భారత స్థాయి పెంపొందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నుంచి కామ్‌మెండేషన్ సర్టిఫికెట్లను అందుకున్న జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు,మండల తహసీల్దార్లు


























సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం జిల్లా కలెక్టరే ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులమీదుగా జిల్లా వెరెన్యూ విభాగంలో పలు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న జిల్లాకు చెందిన జిల్లా అదనపు కలెక్టర్లు,డి.ఆర్.ఓ.,తోపాటు ఆర్డీవోలు పలువురు రెవెన్యూ అధికారులు,తహసిల్దార్లు/సూపరింటెండెంట్లు ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ చేతులమీదుగా కామ్‌మెండెషన్ సర్టిఫికేట్లను అందుకున్నారు. జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ప్రత్యేకంగా కామ్‌మెండెషన్ సర్టిఫికేట్లను అందుకున్న వారిలో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరవన్ పలాని,ముకుందరెడ్డి, డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి,హైదరాబాద్,సికింద్రాబాద్ డివిజన్ల ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాం, కలెక్టర్ పేషి టు పి.ఎస్. బి.వెంకట్రామ్‌రెడ్డి,ఏగ్జామినేషన్ బ్రాంచ్,ఏలక్షన్ సెల్ విభాగం సూపరింటెండెంట్ (తహసిల్దార్) మహ్మద్ జహురుద్దీన్,తహసిల్దార్లు వై. అనితారెడ్డి,ఎం.ప్రేమ్‌కుమార్,దండు అహల్య,అనితారెడ్డిలు కామ్‌మెండేషన్ సర్టిఫికేట్లను అందుకున్నారు.

# కర్పూరి ఠాకూర్ ఆలోచనలతో ముందుకెళ్లాలి..

### జె. పూర్ణచందర్ రావు, రిటైర్డ్ డీజీపీ, ఆంధ్రప్రదేశ్ బీఎస్పీ పార్టీ కో ఆర్డినేటర్




సోమాజిగూడ /మేజర్ న్యూస్ :కర్పూరి ఠాకూర్ ఆలోచనలతో, అతనిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు బీసీలు ఎదిగి రాజ్యాధికారాన్ని సాధించాలని రిటైర్డ్ డీజీపీ పూర్ణచందర్ రావు అన్నారు..

బీసీ టైమ్స్ మరియు బీసీ సమాజ్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన భారత రత్న కార్పూరి ఠాకూర్ జయంతి వేడుకలకు ముఖ్య అదితి గా పాల్గొని ప్రసంగించారు..

బీహార్ రాష్ట్రంలో సామాన్య నాయి బ్రహ్మణ కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన కర్పూరి ఠాకూర్ నీ ఒక స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్ళి బీసీలు ప్రజా ప్రతినిదులుగా ఎదగాలని ఆయన కోరారు..

తెలంగాణలో ఏ విధంగా అయితే తెలంగాణ ఉద్యమం జరిగిందో ఆ రూపంలో బీసీ ఉద్యమం జరగాలని అప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు..

బీసీలు ఎంఎల్ఏ లు కావాలనే ఒక తలంపుతో ముందుకు వెళ్ళినపుడే బీసీలకు అధికారం వస్తుందని అప్పుడు మనకు అనుకూలంగా చట్టాలు తెచ్చుకొని అధికారాన్ని అనుభవించాలనీ పూర్ణచందర్ కోరారు...

అధికారం బీసీ లకు పంచినపుడే సమ న్యాయం జరుగుతుందని, సమాజంలో అప్పుడే బీసీ లకు ఆత్మ గౌరవం పెరుగుతుందని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ లేని పక్షంలో భవిష్యత్తులో మీ అధికారాలను గుంజుకోవడం ఖాయమన్నారు..

బీసీలు అడుక్కునే స్థాయి నుంచి మనమే ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరారు..

ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు,సభాధ్యక్షులు సత్యం వంశరాజ్, బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాసులు, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్, కర్పూరి ఠాకూర్ పుస్తక రచయితలు బ్రహ్మయ్య, న, సత్యనారాయణ, వనభట్ల సుబ్బయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

%ళి28/01, 17:19ర జష్ఘునెతీఖునష్ఘుతీ =ఖుశీ ఖుఘ్ఖుతీఱ ూాయి: లీూ=జుఝూ =జుఝూజూూాఝజులి

%లికర్పూరి ఠాకూర్ స్ఫూర్తితో బీసీలు రాజ్యాధికారం చేజిక్కించుకోవాలి: బీఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ డా జే పూర్ణచంద్ర రావులి

''%ఖుఝుజుూఖు% దడపా అవార్డులు బీసీలకు, అధికారం ఎల్లప్పుడూ అగ్రకులాలకు, ఈ పరిస్థితి మారాలి''బిలి

లి%ఎఎఎవతీఖుఝున, జీఖుఅఋఖుతీఎ 28, 2025లి


%స్వతంత్ర భారత దేశ చరిత్రలో జననాయాక్, భారతరత్న బిరుదాంకితులు శ్రీ కర్పూరి ఠాకూర్ లాంటి మహోన్నత వ్యక్తులు చాలా అరుదని, అసలు అంతటి ఉన్నతభావాలు, పోరాటపటిమ ఉన్న వ్యక్తి ఉండడం కులాధిపత్య రాజకీయాల్లో పైకి రావడం అశ్యర్చుమని బహుజన్ సమాజ్ పార్టీ ఏపీ కోఆర్డినేటర్ మరియు రిటైర్డ్ డీజీపీ డా జుజ్జవరపు పూర్ణచంద్ర రావు అభిప్రాయపడ్డారు. మంగళవారం స్థానికి ప్రెస్ క్లబ్ లో బీసీ టైమ్స్ మరియు బీసీ సమాజ్ సంయుక్తంగా నిర్వహించిన జననాయక్ భారతరత్న కర్పూరి ఠాకూర్ జయంతి మరియు పుస్తకావిష్కరణల్లో అయన ముఖ్య అతిధిగా ప్రసంగించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అయన బీసీలకు రాజ్యాధికారం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం కర్పూరి ఠాకూర్ గారిని స్ఫూర్తిగా తీసుకుని పోరాడాలి అన్నారు. మాణిక్యాలను వెలికితీసినట్టు, ఇటువంటి బీసీ మాణిక్యాల చరిత్రను మనం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి అని చెప్పారు. “మంగలి సామాజిక వర్గంలో పుట్టి ముఖ్యమంత్రి అవడం అనేది చాలా గొప్ప విషయం. నేడు బీసీలను అణగదొక్కి, అధికారంలోకి రాకుండా చేస్తున్న పరిస్థితుల్లో కర్పూరి ఠాకూర్ గారి జీవితం మార్గదర్శకం కావాలి. కేవలం కొన్ని కులాల చేతిలో చిక్కిన అధికారాన్ని బీసీలకు ఇవ్వకుండా జరుగుతున్న కుట్రలపై బీసీ సమాజం మేలుకోవాలి. కేవలం కొన్ని కొన్ని అవార్డులు మనకు ఇచ్చేసి అధికారం వారితో ఉంచుకుని పద్దతి మారాలి. నేడు బీసీ సమాజం కలిసికట్టుగా మనం బీసీలం, మనమందరం బీసీలం అని చెప్పుకోవాలి. అగ్రకులాల పాలకులకు ఇదే హెచ్చరిక, అణగారిన కులాలకు అధికారం పంచండి, లేకపోతే వారి తిరుగుబాటు తట్టుకోలేరు.”

నేడు అగ్రకులాలు కుట్రతో, వారికి వారే %జుఔ% అంటూ రిజర్వేషన్లు సంపాదించుకోవడం, వాటిని మోడీలాంటి వారు ముందుండి సులువుగా అందించడం అత్యంత దారుణం. 50 శాతం ఉన్న బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలంటే సవాలక్ష షరతులు పెట్టె సర్కారు అగ్రకులాలకు మాత్రం పది శాతం ఎంతో సులువుగా ఇచ్చేసారు. ఇటువంటి విధానాలు మారాలంటే బీసీలు అధికారం చేజిక్కించుకోవాలి. రాజ్యాంగాన్ని కుళ్ళబొడిచే శక్తులను అడ్డుకొవాలంటే బీసీల సంఖ్య అసెంబ్లీల్లో పెరగాలి.”

నాడు బ్రిటిష్ కాలంలో, గ్రామాల్లో అగ్రకులాల మాటే చెలామణి అయ్యేది. నేడు స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా ఇదే పరిస్థితి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో రెడ్డి, కమ్మ, వెలమలు వెనకుండి కుల రాజ్యాంగాలను నడుపుతున్నారు. ఆ రోజే కర్పూరి ఠాకూర్ ఇలాంటివి గమనించి, సామజిక న్యాయం, సమానత్వం ఉండాలని, నిస్వార్థంగా ఆలోచించారు. కానీ ఆయన్ను కూడా అగ్రకులాలు, కులదురహంకారం ఉన్న నేతలు పదవి నుండి దించారు.”

## శ్రీ రుద్ర సహిత శత చండి యాగములో ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 28): రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం దాసర్లపల్లిలో శ్రీమాత వేద విజ్ఞాన పరిషత్ కీర్తిశేషులు జనార్ధన శర్మ వ్యవసాయ క్షేత్రంలో బ్రహ్మశ్రీ వేద పండితులు రేవల్లి రాజు శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రుద్ర సహిత శత చండీయాగంకు మంగళవారం చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, మహేశ్వర అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి తేరటి లక్ష్మణ్ ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు జిట్టా రాజేందర్ రెడ్డి, మంద జ్యోతి పాండు, పున్న బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఎగ్గిడి సత్తయ్య, నల్ల బోలు నరసింహారెడ్డి, అంబటి యాదగిరి, చిలుకల రఘునందన్, కుమార్, సురేష్, శ్రీనివాస్, మల్లేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి : డీఈవో సుశీందర్‌రావు




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 28)ః ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని డీఈవో సుశీందర్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో చేవెళ్ల డివిజన్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు సర్వీస్ రూల్స్, ఇన్‌కాం ట్యాక్స్‌పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యానందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాఠశాలల బలోపేతం చేసే బాధ్యత ప్రధానోపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా విద్యపైనే దృష్టిసారించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధిస్తారని సూచించారు. ఇన్‌కం ట్యాక్స్, ఐటీ ఎక్స్‌ఫార్ట్ రూల్స్‌పై రవికుమార్, సర్వీస్ అంశాలపై రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నర్సింహ్మా, విద్యార్థులు ఒత్తిడిపై ప్రధానోపాధ్యాయులు డా.శ్రీధర్ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు ఖానాపురం వెంకటయ్య, జయసింహారెడ్డి, చేవెళ్ల ఎంఈవో పురన్‌దాస్, ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిదర్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్‌రెడ్డి, మొయినాబాద్, షాబాద్ ఎంఈవోలు తదితరులు ఉన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

### డాక్టర్ ఎండి.బషీర్ కేంద్ర ప్రభుత్వ యూపీఎస్ పత్రాలు దహనం



కందుకూరు, మేజర్ న్యూస్ పాత (జనవరి 28):పాత పెన్షన్ విధానాన్ని పునఃరుద్ధరించాలని కొత్త, పాత పెన్షన్ ఉద్యోగఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. తెలంగాణా కంట్రీ బ్యూటరీ పెన్షన్ యూనియన్‌ఆధ్వర్యంలో మండలంలోని నేదునూరు ప్రభుత్వ పాటశాలలో మంగళవారం భోజన విరామ సమయంలో ఇటీవలకేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 నుండి అమలు చేయబోతున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌మాకు వద్దు అంటూ సీపీఎస్ పత్రులనిసంఘ జిల్లా కోశాధికారి డాక్టర్.ఎండిబషీర్ ఆధ్వర్యంలో యూపీఎస్, సీపీఎస్ ప్రతులని దగ్ధంచేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగాఎండి. బషీర్ మాట్లాడుతూ... నూతన పెన్షన్ విధానంవలన సుమారుగా 30 సంవత్సరాలు ఉద్యోగం చేసిన,ఉద్యోగుల జీవితాలకి, భద్రత లేదని, పూర్తిపెట్టుబడి విధానమని అన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పునర్ ఆలోచించి పాత పెన్షన్ ని పునఃరుద్దించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ,ఎండి అబ్దుల్లా, శ్రీవాణి, శ్రీశైలం, విజయమోహన్‌రెడ్డి, సురేష్, ఫ్లోరి, శాంతకుమారి, కృష్ణ, కరుణాకర్‌వెంకటేష్, హసనోద్దీన్, కొత్త, పాత పెన్షన్ ఉద్యోగం. ఉపాధ్యా యులు పాల్గొన్నారు.